జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 5 | హైదరాబాద్, అక్టోబరు 23 శుక్రవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


# శరన్నవరాత్రులు దేశ ఐకమత్యాన్ని చూపుతాయి

## అవసరమైనప్పుడల్లా దేశానికి బెంగాల్ మార్గం చూపింది

## బెంగాల్ ప్రజలను ఉద్దేశించి పర్చువల్ ప్రసంగం చేసిన మోడీ



న్యూఢిల్లీ,అక్టోబర్ 20, ప్రజాపాలన : శరన్నవ రాత్రులు దేశ ఐకమత్యాన్ని, బలాన్ని చూపుతాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బెంగాల్ నుంచి వచ్చిన సంస్కృతి, సంప్రదాయాలకు ఈ నవరాత్రులు ప్రతిబింబమని అన్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా బెంగాల్ ప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ 'వర్చువల్ ప్రసంగం' చేశారు. ఈ సంవత్సరం దుర్గా పూజలను కోవిడ్ మధ్య జరుపుకుంటున్నామని, భక్తులందరూ ఆదర్శప్రాయమైన నిగ్రహాన్ని చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తుల సంఖ్య తక్కువగా ఉంటే ఉండవచ్చు కానీ.... భక్తిలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ మధ్య దుర్గ పూజలను జరుపుకుంటున్నా... వ్యక్తుల ఆనందంలో, ఉత్సాహంలో ఎలాంటి మార్పూ లేదని, ఇదీ... నిజమైన బెంగాల్ అని మోదీ ప్రశంసించారు. కోవిడ్ కారణంగా ప్రతి ఒక్కరూ రెండు గజాల దూరం పాటిస్తూ, మాస్క్ కచ్చితంగా ధరించి పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బెంగాల్ గడ్డలో పుట్టిన మహానుభావులందరికీ మోదీ నివాళు లర్పించారు. "బెంగాల్‌లో ఉన్నట్లే నాకు అనిపిస్తోంది.

మిగతా 2లో..

# 'డాక్టర్ రెడ్డీస్'పై సైబర్ దాడి



హైదరాబాద్,అక్టోబర్ 22, ప్రజాపాలన :హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఔషధాల తయారీ సంస్థ డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్‌పై సైబర్ దాడి జరిగింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలను ఆ సంస్థ నిలిపివేసింది. డేటా చోరీ యత్నాన్ని గుర్తించినట్లు ఆ కంపెనీ గురువారం తెలిపింది. అసవరమైన నివారణ చర్యల కోసం అన్ని డేటా సెంటర్లను వేరు చేసినట్లు పేర్కొంది. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సీఐఓ ముఖేష్ రతి ఈ విషయాన్ని ధృవీకరించారు. అన్ని సేవలు 24 గంటల్లోపు తిరిగి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ సైబర్ దాడి తమ కార్యకలాపాలపై పెద్దగా ప్రభావం చూపబోదని అన్నారు. కరోనా వ్యాక్సిన్ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రయోగాలు జరుగుతున్న తరుణంలో ఔషధ తయారీ సంస్థలను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకుంటున్నారు.

మిగతా 2లో..

# ముగిసిన నాయిని అంత్యక్రియలు



హైదరాబాద్,అక్టోబర్ 20, ప్రజాపాలన : తెలంగాణ ప్రజానీకం, టీఆర్ఎస్ పార్టీ ఓ పెద్ద దిక్కును కోల్పోయింది. మాజీ మంత్రి నాయిని నరసింహారెడ్డి తుదిశ్వాస విడిచారు. ఆయనను చివరసారిగా చూసేందుకు రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు హాజరై నివాళులర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో నాయిని అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్, నాయిని పాడె మోసి రుణానుబంధాన్ని తీర్చుకున్నారు. నాయినితో సన్నిహితంగా మెలిగిన వారు భావోద్వేగానికి గురయ్యారు. నాయిని కార్మిక నాయకుడిగా రాజకీయ నేతగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో మిగిలిపోతుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం గొప్పది. ముఖ్యంగా టీఆర్ఎస్‌తో ఆయనకున్న అనుబంధంగా చిరస్మరణీయం. నాయిని మరణవార్త విన్న సీఎం కేసీఆరే కంటతడి పెట్టారంటే టీఆర్ఎస్‌లో ఆయన పాత్ర ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ తొలి హోంమంత్రిగా నాయిని నర్సింహారెడ్డి పనిచేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగారు. హెచ్ఎంఎస్‌లో సామాన్య కార్యకర్తగా పని చేసిన నాయిని అంచెలంచెలుగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష స్థాయికి ఎదిగారు. అక్కడ నుంచి 1978లో జనతాపార్టీలో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అటు కార్మిక రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ నాయిని నర్సింహారెడ్డి రాణించి రాష్ట్రంలో తనదైనముద్ర వేసుకున్నారు. 1958లో డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆధ్వర్యంలో సోషలిస్టు పార్టీలో సభ్యత్వం పొందారు. ఆయన తండ్రి దేవారెడ్డికూడా సోషలిస్టు పార్టీలో చురుకైన పాత్రను పోషించడంతో ఆయనను పోలీస్‌యాక్షన్‌లో నాడు కాల్చి చంపారు. అప్పుడు నాయిని పెద్దనాన్న కొడుకు అయిన రాఘవరెడ్డితో కలిసి దేవరకొండలో సోషలిస్టు పార్టీని స్థాపించారు. విద్యార్థి దశలో 1956లో వచ్చిన ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ ఉద్యమంలో, ముల్కి పాలన వ్యతిరేక పోరాటంలో, తెలంగాణలో ఆంధ్రాను విలీనం చేయవద్దని జరిగిన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.

# చైనాలో లేహ్.. ట్విట్టర్‌కు వార్నింగ్



న్యూఢిల్లీ,అక్టోబర్ 20, ప్రజాపాలన :లడాఖ్‌లోని లేహ్.. చైనాలో ఉన్నట్లు సోషల్ మీడియా ట్విట్టర్ అకౌంట్ సెట్టింగ్స్‌లో ఉన్నది. దీని పట్ల కేంద్ర ప్రభుత్వం తన అభ్యంతరం వ్యక్తం చేసింది. ట్విట్టర్ సీఈవో జాక్ డోర్సీకి ఈ నేపథ్యం లో వార్నింగ్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. సున్నితమైన అంశాల ను గౌరవించాలని ట్విట్టర్ సంస్థను భారత ప్రభుత్వం కోరింది. గత ఏడాది లడాఖ్‌ను భారత ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిం చిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..




# ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం



హైదరాబాద్,అక్టోబర్ 20, ప్రజాపాలన : చాంద్రాయణ గుట్ట ఫలక్‌నూమా వద్ద దెబ్బతిన్న ఆర్.ఓ.బి ని, ముంపుకు గురైన ప్రాంతాన్ని గురువారం కేంద్ర బృందం పరిశీలించింది. వరద బాధిత ప్రజలతో కేంద్ర బృందం సభ్యులు ప్రవీణ్ వశిష్ఠ, అధికారులు ఎం.రఘురామ్, ఎస్ కె కుష్వారా మాట్లాడారు. ఆర్ ఓ బి.కి రెండు వైపుల చేపట్టిన పునరుద్ధరణ, నాలా నుండి తొలగిస్తున్న పూడిక తీత పనులను పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలతో తమ ఇళ్లలోకి నీళ్లు వచ్చినట్లు ఆ ప్రాంత ప్రజలు కేంద్ర కమిటికి వివరించారు. ఇప్పటికి రోడ్లపై, ఇళ్లలోనూ నీళ్లు అలాగే పేరుకుపోయి ఉన్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు నీళ్లలో నానడం పట్ల తమ ఇళ్ల గోడలు దెబ్బతిన్నాయని బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్ జియాఉద్దీన్‌లు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఫలక్‌నూమా ఆర్.ఓ.బి ని నిర్మించినట్లు తెలిపారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు, చార్మినార్ ప్రాంతాలకు ఆర్.ఓ.బితో రోడ్డు సదుపాయం అనుసంధానం అయినట్లు తెలిపారు. అదేవిధంగా పల్లె చెరువు నుంచి వచ్చే వరద నీటి నాలా 7 మీటర్ల వెడల్పు ఉంటుందని, అది ఆర్.ఓ.బి కింద నుంచి వెళ్తుందని తెలిపారు. పల్లెచెరువు తెగిపోవడం వల్ల వచ్చిన వరదతో ఈ ప్రాంతానికి అపార నష్టం జరిగినట్లు తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్.ఓ.బి రిటైనింగ్ వాల్స్ దెబ్బతిన్నదని, అదేవిధంగా అనేక కాలనీలు వరద ముంపుకు గురైనట్లు తెలిపారు. రోడ్లపై 5 మీటర్ల ఎత్తున వరద నీరు నిలిచినట్లు అధికారులు కేంద్ర బృందానికి వివరించారు.

# ఏడాది తర్వాతే కరోనా వ్యాక్సిన్




హైదరాబాద్,అక్టోబర్ 20, ప్రజాపాలన : ప్రపంచ వ్యాప్తంగా విజృంభిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ విరుగుడును కనిపెట్టేందుకు శాస్త్రవేత్తలు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. వ్యాక్సిన్ తయారీ కోసం ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా కృషి చేస్తున్నాయి. పలు దేశాల్లో తొలి దశ ప్రయోగాలను పూర్తి చేసుకుని చివరి దశ ప్రయోగాల్లో ఉంది. మరోవైపు కరోనా వ్యాక్సిన్ కోసం ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు ఎదురచూస్తున్నారు.

మిగతా 2లో..

# నాగ్ మిస్సైల్ విజయవంతం



న్యూఢిల్లీ,అక్టోబర్ 20, ప్రజాపాలన : క్షిపణుల అభివృద్ధిలో భారత దేశం దూసుకుపోతోంది. రాజస్థాన్‌లోని పోఖ్రాన్ రేంజ్‌లో గురువారం భారత దేశపు థర్డ్ జనరేషన్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ నాగ్ తుది పరీక్ష విజయవంతమైంది. ఓ వార్‌హెడ్‌కు ఈ మిస్సైల్‌ను ఇంటిగ్రేట్ చేసి ప్రయోగించారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తెలిపిన వివరాల ప్రకారం, మిస్సైల్ కారియర్ ఎన్ఏఎంఐసీఏ నుంచి నాగ్ మిస్సైల్‌ను ప్రయోగించి, పరీక్షించారు. ఇది లక్ష్యాన్ని కచ్చితంగా ధ్వంసం చేసింది. డమ్మీ ట్యాంక్ ఆర్మర్‌ను తుత్తునియలు చేసింది. పగలు, రాత్రి సమయాల్లో భారీ ఆయుధాలు కలిగిన శత్రు ట్యాంకులను ధ్వంసం చేయడానికి నాగ్ మిస్సైల్ ఉపయోగపడుతుంది. 4 కిలోమీటర్ల నుంచి 7 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాన్ని ఈ మిస్సైల్ ధ్వంసం చేయగలదు. భూమి ఉపరితలం, గగనతలం నుంచి దీనిని ప్రయోగించవచ్చు. తుది పరీక్ష విజయవంతం కావడంతో నాగ్ మిస్సైల్‌ను భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది. ఎన్ఏఎంఐసీఏను మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తయారు చేస్తుంది. నాగ్ మిస్సైల్ పరీక్ష విజయవంతమైన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవోను, భారత సైన్యాన్ని అభినందించారు.


bahujan bazaar
(a unit of sneha group of organization Since - 2001)
బహుజన సాహితీ ప్రియులకు శుభవార్త!!!
మీ ఇంటి వద్దకే బహుజన సాహిత్యాన్ని
చేరవేస్తుంది బహుజన్ బజార్
సాహిత్యాన్ని చదవండి-చదివించండి
సమాజాన్ని మేల్కొల్పండి
బహుజన రాజ్యాధికారానికి ముందడుగు
వేయండి.బహుజన సాహిత్యాన్ని చదవడం
ద్వారా అందరం చైతన్యవంతులమవుదాం.
www.bahujanbazaar.in లో
లాగిన్ అయ్యి మీ పేరును ఈరోజే
నమోదు చేసుకోండి.
జై భీమ్ జై పూలే జై బహుజన
Bahujanbazaar : 6.2-29/3/12, 3rd floor, Doulat plaza, lakidikapool,hyderabad-04
www.bahujanbazaar.in 04023233989

## శరన్నవరాత్రులు దేశ ఐకమత్యాన్ని చూపుతాయి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పూజ మీతో జరుపుకున్నందుకు సంతోషంగా ఉంది. భారత దేశ చరిత్రలో అవసరం వచ్చినప్పుడల్లా బెంగాల్ అందుకు ఓ మార్గాన్ని చూపింది. ఈ గడ్డ నుంచి చాలా మంది మహానుభావులే ఉద్భవించారు. దేశానికి సరైన మార్గదర్శకత్వం అవసరమైనప్పుడల్లా బెంగాల్ గడ్డ సహకారం అందించింది. దేశాన్ని బెంగాల్ లోని మహానుభావులు సరైన దిశలో నడిపించారు. వారి పేర్లను చెబుతూ పోతే... రోజంతా గడుస్తుంది కానీ... పేర్లు మాత్రం ముగియవు. భారత దేశం గర్వించేలా బెంగాల్ ప్రజలు మసులుకున్నారు'. మోదీ పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్' లో బెంగాల్ పాత్ర పుష్కలంగా ఉందని మోదీ కొనియాడారు. ఆత్మనిర్భర భారత్ అన్న నినాదాన్ని తీసుకొని దేశం ముందుకెళ్తోందని, దీని కిందనే బెంగాల్‌లో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. 'పీఎం ఆవాస్ యోజన' కింద 30 లక్షల ఇళ్లు నిర్మించామని, ఉజ్వల యోజన పథకం కింద 90 లక్షల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు మోదీ పేర్కొన్నారు. వీటితో పాటు నాలుగు లక్షల మంది బ్యాంక్ అకౌంట్లను తెరిచారని, మెట్రో ప్రాజెక్టును కూడా వేగవంతం చేసినట్లు మోదీ పేర్కొన్నారు.

## చైనాలో లేహ్.. ట్విట్టర్‌కు వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇటీవల లడాఖ్ సరిహద్దుల్లో చైనాతో సరిహద్దు వివాదం ఉత్పన్నమైంది. జూన్ 15న జరిగిన ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు మృతిచెందారు. లేహ్‌లో పలు ప్రాంతాల్లో భారతీయ దళాల ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో పాటు త్రివిధ దళాల చీఫ్‌లు కూడా లేహ ఫార్వర్డ్ పోస్టులను సందర్శించిన విషయం తెలిసిందే. ట్విట్టర్ సెట్టింగ్స్‌లో లేహ ప్రాంతాన్ని చైనాలో ఉన్నట్లు చూపించడం శోచనీయం. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ ఈ నేపథ్యంలో ట్విట్టర్ సీఈవో జాక్ డోర్సీకి లేఖ రాసింది. భారతీయ భౌగోళిక మ్యాప్‌ను తప్పుడుగా చూపిస్తున్నారని ఆ లేఖలో ట్విట్టర్ పట్ల విముఖత వ్యక్తం చేసింది. ఐటీశాక కార్యదర్శి అజయ్ సాహనే ఈ లేఖ రాశారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల ట్విట్టర్ సంస్థకు చెడు పేరు వస్తుందని, దాని విశ్వసనీయతపైన కూడా అనుమానాలు వ్యక్తం అవుతాయన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ట్విట్టర్ సంస్థ స్పందించింది. భారత ప్రభుత్వంతో పనిచేసేందుకు కట్టుబడి ఉన్నట్లు ట్విట్టర్ ప్రతినిధి ఒకరు తెలిపారు. సున్నితమైన అంశాలను గుర్తిస్తామని, లేఖను అందుకున్నట్లు చెప్పారు. ఆదివారం చోటుచేసుకున్న సాంకేతిక సమస్యను గుర్తించామన్నారు. జియోట్యాగ్ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించామన్నారు.

## వరద బాధితులకు రేషన్ కిట్లు మరియు 10వేల నగదు పంపిణీ



మేడిపల్లి, అక్టోబర్ 22 (ప్రజాపాలన) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మరియు వరదలతో కష్టాలు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును వరద బాధితులకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19 వ డివిజన్ కృష్ణానగర్లో స్థానిక కార్పొరేటర్ ఆలువాల సరిత దేవేందర్ గౌడ్ తో కలిసి నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ మేరకు డివిజన్లలో పర్యటించి, వరదతో ఇబ్బడిముబ్బడిగా పేరుకుపోయిన బురదను తొలగించుట మొదలగు సహాయ పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి పరిశీలించారు.

## వరద బాధితులను ఆదుకుంటాం

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



మేడిపల్లి, అక్టోబర్ 22 (ప్రజాపాలన) :వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఈ మేరకు వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ తో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవడమే కాకుండా వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# నేతకాని మహార్ (మాల)లపై దాడులను సహించేది లేదు

### సంఘం రాష్ట్ర కన్వీనర్ రవీందర్ జాడి వార్డు సభ్యు రాలిని పరామర్శ



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): నేతకాని మాల సమాజం పై జరుగుతున్న దాడులను సహించేది లేదని నేతకాని మహార్ సంఘం రాష్ట్ర కన్వీనర్ రవీందర్ జాడి అన్నారు. మండలంలోని గుండి గ్రామ పంచాయతీలోని వార్డు సభ్యురాలు శైలజ పై కొంతమంది బుధవారం దాడి చేయగా గురువారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సమాజంలో నేతకాని మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అగ్రవర్ణాలకు చెందిన వారు కొంతమంది దాడులకు దిగడం దారుణమన్నారు. అలాంటివారిని క్షమించడానికి వీలు లేదని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వార్డు సభ్యురాలు శైలజా పై నలుగురు వ్యక్తులు దాడి చేయడం దారుణమన్నారు. వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులను అభినందిస్తూనే నిందితులను కఠినంగా శిక్షించాలని సూచించారు. శైలజాకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జాడీ కృష్ణాజీ, జాడి బాబు రావు, పెంటయ్య, హెూక్టు, సురేష్ చాపిడి, వైరగాడే పోశం, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలి

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లహు కుమార్ లోబడే**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు నీట్ లో ఏలాంటి షరతులు లేకుండా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వర్తింపజేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లహు కుమార్ లోబడే డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లహు కుమార్ మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు పది వేల లోపు ర్యాంకు కు సంబంధం లేకుండా ప్రతి బిసి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో కూడా అమలు చేయాలన్నారు. నీట్ లో కూడా బీసీ విద్యార్థులకు ఫీజు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 13 యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్స్ పదవులను సామాజిక న్యాయం పాటిస్తూ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు ఇబ్బంది కలిగేల ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం పోకూడదని అన్నారు. అనేక మంది బీసీ సోదరులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, విద్యకు దూరం అవుతున్నారని, అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని చేయకుంటే మరింతమంది చదువుకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూల బోయిన వెుుండయ్య, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కవ్వాల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి మిట్ట తిరుపతి, సంఘం నాయకులు సిండే సాగర్, బిజెపి ఆసిఫాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్, సతీష్,హరీష్, ఇతరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం

**నాబార్డ్ జనరల్ మేనేజర్ షరీఫ్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): సహకార సంఘాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాబార్డ్ జనరల్ మేనేజర్ షరీఫ్ అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, మండలాలలో ఉన్న సహకార సంఘాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, రైతులను బలోపేతం చేయడానికి పంట రుణాలు, చెరువులను, అందిస్తుందన్నారు. అలాగే సొసైటీ భవనం, గోదాం, ల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, తిర్యాని, మండలాలలో సొసైటీ భవనం, గోదాముల, కోసం రూ 2 కోట్ల మంజూరయ్యాయని వీటి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేస్తామని అనుమతి ఇచ్చిన వెంటనే సొసైటీ భవన, గోదాం, నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. రైతులకు పంట రుణాలు, ఎరువులను, సకాలంలో అందజేయాలన్నారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, వైస్ చైర్మన్ రుకుం ప్రహ్లద్, డిసిసిబి జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆసిఫాబాద్, వాంకిడి, మేనేజర్లు సురేష్, రవీందర్, ఫీల్డ్ ఆఫీసర్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక లో ఇండియా ప్రజాబంధు పార్టీ ఎన్నికల ప్రచారం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్22,ప్రజాపాలన:దుబ్బాక లో జరిగే ఎన్నికల ప్రచారం పై రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దుబ్బాక ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థి మైసమ్ గారి సునీల్ ని ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా ప్రజా బంధు పార్టీ జిల్లా అధ్యక్షులు కాశీ సతీష్ కుమార్ ,మహిళా అధ్యక్షులు ప్రియ దర్శిని ,త్రైదల సంతోష్ ,దీపక్ ,హర్ష లు దుబ్బాక లొ ప్రచారానికి తరలి వెళ్లారు. గురువారం ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## అందమైన బతుకమ్మ పాటలు పాడిన గ్రామ స్థానికులు



మర్పల్లి: ప్రజా పాలన – అందమైన బతుకమ్మ ఆటలు ఆడడం పెద్దాపూర్ గ్రామం గ్రామ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గురువారం మర్పల్లి మండల అందమైన బతుకమ్మ ఆటలు ఆడడం పెద్దాపురం గ్రామ స్థానికి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గురువారం మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన స్థానిక ఆడపడుచులు పెద్దాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన స్థానిక ఆడపడుచులు బతుకమ్మ పండుగను చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన చీరలను అలంకరణ కట్టుకొని వేడుకలు చేసి బతుకమ్మ పండుగలు కోసం పాటలు పాడుతూ ఆటలు ఆడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ కోసం గ్రామం మొత్తం బతుకమ్మ పండుగ గురించి ఆటలాడే ఎందుకు పెద్ద ఎత్తున అత్తారింటికి పోయిన ఆడపడుచులు అంతా కలిసి మెలిసి ఆటాడుకునే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాయిని ఘన నివాళి



పాలేరు నేలకొండపల్లి అక్టోబర్ 22 ప్రజాపాలన:ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం పొట్టి శ్రీరాములు సెంటర్లో తెరాస తొలితరం ఉద్యమ నాయకుడు తెలంగాణ తొలి హెూంమంత్రినాయిని మృతికి సంతాపం తెలిపిన తెరాస జిల్లా నాయకులు కాసాని,గెల్లా జగన్మోహన్ రావుతొలితరం ఉద్యమ నాయకుడు మాజీమంత్రి నాయిని నర్సింహారెడ్డి మృతి పట్ల జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు,గెల్లా జగన్మోహన్ రావు లు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల నాయకులు బట్టపోతుల ప్రకాశం మైసా శంకర్, వాజిద్,కడియాల నరేష్ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుని కృషి ఫలితమని కొనియాడారు



బెల్లంపల్లి(ప్రజ్ పాలన):బెల్లంపల్లి పట్టణం పారిశుధ్య కార్మికుల ఆరోగ్య దృష్ట్యా పురపాలక అధ్యక్షురాలు జక్కుల శ్వేత శ్రీధర్ ఆదేశాల మేరకు గురువారం రోజున పురపాలక సంఘం కార్యాలయం నందు హెల్త్ క్యాంప్ ద్వారా ప్రతీ ఒక్క కార్మికుడికి హెల్త్ చెకప్ చేయడం జరిగినది. అదే విధంగా పారిశుధ్య కార్మికుల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత కొరకై టవల్ ,సబ్బులు మరియు ఇతర వస్తువులు అందించిన పురపాలక అధ్యక్షురాలు జక్కుల శ్వేత శ్రీధర్,ఉప అధ్యక్షులు సుదర్శన్,కమిషనర్ వెంకటేష్ . పురపాలక అధ్యక్షురాలు జక్కుల శ్వేత శ్రీధర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య శ్రేయస్సే మాకు ముఖ్యమని,పట్టణంలో కరోనా వైరస్ వంటి విపత్కర పరిస్థితుల్లో లాక్ డౌన్ కాలంలో కూడా సమాజానికి సేవ చేయటం చాలా గొప్ప విషయమని గుర్తు చేశారు, మన బెల్లంపల్లి పట్టణం పరిశుభ్రత%ు%పచ్చదనంతో కళకళలాడుతుందంటే అందుకు గల కారణం ప్రతీ ఒక్క పారిశుధ్య కార్మికుని కృషి ఫలితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 'డాక్టర్ రెడ్డీస్'పై సైబర్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాక్సిన్‌కు సంబంధించిన డేటా చోరీ కోసం ప్రయత్నిస్తున్నారు. స్పుత్నిక్ వి పేరుతో కరోనా వ్యాక్సిన్‌ను రష్యా గత నెలలో అభివృద్ధి చేసింది. ఈ వ్యాక్సిన్‌పై భారత్‌లో ట్రయల్స్ నిర్వహించేందుకు డాక్టర్ రెడ్డీస్‌తో ఒప్పందం కుదిరింది. అయితే రష్యా టీకా సామర్థ్యంపై తొలుత అనుమానాలు వ్యక్తం కావడంతో డ్రగ్స్ నియంత్రణ సంస్థ దీనికి అనుమతి నిరాకరించింది. సంబంధిత సమాచారం అందిన నేపథ్యంలో స్పుత్నిక్ వి 2,3 దశల ట్రయల్స్ కోసం డాక్టర్ రెడ్డీస్‌కు ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ ఐటీ నెట్‌వర్క్ వ్యవస్థపై సైబర్ దాడి జరుగడం ప్రాధాన్యత సంతరించుకున్నది. దీంతో భారత్‌తోపాటు రష్యా, అమెరికా, బ్రెజిల్, బ్రిటన్‌లోని ఆ కంపెనీ ప్లాంట్స్‌పై ప్రభావం పడినట్లు తెలుస్తున్నది. డేటా చోరీపై ఆ సంస్థ అంతర్గత దర్యాప్తు జరుపుతున్నది. ఇంటిగ్రేటెడ్ ఔషధ తయారీ సంస్థ అయిన డాక్టర్ రెడ్డీస్ తన మార్కెట్ కార్యకలాపాలను భారత్, అమెరికా, రష్యా, ఐరోపా దేశాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. మరోవైపు సైబర్ దాడి కారణంగా డాక్టర్ రెడ్డీస్ షేర్లు గురువారం 3 శాతం మేర పతనమయ్యాయి.

## ఏడాది తర్వాతే కరోనా వ్యాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

లక్షలాది మంది ప్రజలకు బలి తీసుకున్న మహమ్మారిని అంతం చేసేందుకు వ్యాక్సిన్‌ను వీలైనతం త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. రానున్న కొత్త ఏడాది ప్రథమార్థంలో వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ప్రభుత్వాలు సైతం ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ (సీసీఎంబీ) సంచలన ప్రకటన చేసింది. చాలా దేశాల్లో వ్యాక్సిన్ తయారీ ప్రస్తుతం ప్రయోగాల దశలోనే ఉందని, వాటన్నింటినీ పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాంటే మరో ఏడాది సమయం పటుడుతుందని తెలిపింది. ఈ మేరకు సీసీఎంబీ సీఈవో మదుసూధన్‌రావు ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా కేసులు మాత్రమే తగ్గాయి, తీవ్రత తగ్గలేదని అన్నారు. వైరస్ విజృంభణ ఇలానే కొనసాగితే మరోసారి దేశంలో లాక్‌డౌన్ విధించక తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మాస్క్‌లు ధరించాల్సిందేనని స్పష్టం చేశారు.

# నాయిని మృతి తీరని లోటు

## యూనిటీ ఆఫ్ ప్రెస్ అండ్ మీడియా దక్షిణ భారత అధ్యక్షురాలు డా.సహెర బాను



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్22,ప్రజాపాలన : మాజీ హోం మంత్రి నాయిని నర్సింహా రెడ్డి లేని లోటు తెలంగాణ సమాజానికి, కార్మిక లోకానికి తీరని లోటని యూనిటీ ఆఫ్ ప్రెస్ అండ్ మీడియా దక్షిణ భారత అధ్యక్షురాలు డా. సహెర బాను అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. కొంత కాలంగా ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఆయన మరణ వార్త తీవ్ర శోకాన్ని మిగిల్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి హోం మంత్రిగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. 2014 నుండి 2018 వరకు తెలంగాణ రాష్ట్ర హోం మంత్రిగా పని చేసిన ఆయన జైళ్లు, అగ్నిమాపక సేవలు, సైనిక్ సంక్షేమ, కార్మిక, ఉపాధి శాఖలలో అనేక సేవలందిచినట్టు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన రాజకీయ ప్రస్థానం ఓ సంచలనమని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి టీ అంజయ్యను ఓడించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. 1978 ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నాయిని అంజయ్యను ఓడించారని తెలిపారు. 2004లో టీఆర్ఎస్ అభ్యర్థిగా ముషీరాబాద్ నుంచి గెలుపొందారని, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్–టీఆర్ఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో కేబినెట్‌లో మంత్రిగా పని చేసినట్టు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనేక కార్యక్రమాల్లో పాల్గొని యువతలో ఉత్సాహం నింపారని తెలిపారు. అంతే కాకుండా కార్మిక నాయకుడిగా ఆయన కార్మికుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన తరువాత టీఆర్ఎస్ ఎమ్మెల్సీగా నామినేట్ అయి, హోం శాఖ మంత్రిగా బాధ్యతలను తీసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో ఓ సాధారణ కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించి, క్రమక్రమంగా కార్మిక నాయకుడిగా ఎదిగారని, 1975 ఎమర్జెన్సీ అరెస్టు సైతం అయ్యారని తెలిపారు. 19 నెలల పాటు జైలుజీవితాన్ని గడిపిన నాయిని ఎల్లప్పుడూ కార్మిక సంక్షేమం కోసం పని చేశారని తెలిపారు. 1947లో హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) రాష్ట్ర శాఖ స్థాపించిన నాయిని చివరి వరకూ కార్మిక సంక్షేమానికి సేవలు అందించారన్నారు. 1969 నాటి తొలి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల భూమికను పోషించారని పేర్కొన్నారు. 1978, 1985, 2004లో ముషీరాబాద్ నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహించినట్టు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రోప్లైట్ల ప్రారంభించిన కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 22, ప్రజాపాలన :ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పట్టణ ప్రగతి కార్యక్రమం, పురపాలక సుందీకరణలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఎల్.ఈ.డి. రోప్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. గురువారం రోజున మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఇరువైపులా 1 లక్షా 80 వేల రూపాయల వ్యయంతో 32 స్తంభాలకు ఏర్పాటు చేసిన ఎల్.ఈ.డి. రోప్లైట్లు ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహన చోదకులు, ప్రజల సౌకర్యార్థం ఈ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు పట్టణంలోని బస్టాండ్, పాతమంచిర్యాల ప్రాంతాలలో ఈ లైట్లు చేయడం జరిగిందని, మిగిలిన ప్రాంతాల్లో దీపావళి వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రవేశించడంతోనే ఎంతో ఆహ్లాదకరంగా, శోభాయమానంగా కనిపిస్తుందని, వీటితో పాటు మొక్కలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్రావు, మున్సిపల్ డి. ఈ. సుమతి, ఏ. ఈ. నర్సింహస్వామి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశం కోసం అడ్మిషన్ టెస్ట్

## జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 22, ప్రజాపాలన :జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల్లో 6 నుండి 10 తరగతులకు సంబంధించి అడ్మిషన్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020–21 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి కోసం ఈ నెల 27న, 7, 8 తరగతుల కోసం ఈ నెల 28, 9, 10 తరగతుల కోసం ఈ నెల 29వ తేదీన ఉదయం 10గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 9 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దండేపల్లి మండలం లింగాపూర్ లోని టి.ఎస్.ఎం.ఎస్. పాఠశాల, మందమర్రి మండలకేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ లో (6 నుండి 10 తరగతులకు), మందమర్రి మండల కేంద్రంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో (6, 7, 8 తరగతులకు), మంచిర్యాలలోని రాజీవ్నగర్ ఆదర్శ పాఠశాలలో (6 నుండి 10 తరగతులకు), జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో (6, 7, 8 తరగతులకు) జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో (6వ తరగతి), కాసీపేట మండల కేంద్రంలోని టి.ఎస్.ఎం.ఎస్. పాఠశాల కోటపల్లి మండల కేంద్రంలోని టి.ఎస్.ఎం.ఎస్. పాఠశాలలో (6 నుండి 10 తరగతులకు), మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ ఆదర్శ పాఠశాల బి–సెంటర్ లో (7, 8 తరగతులకు) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థినీ, విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమంలో సీనియర్ ఉద్యమ యోధుడు కార్మిక పక్షపాతి అందరికీ పెద్దన్న

## స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి అకాల మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు

### మద్దెల శివ కుమార్



హైదరాబాద్,అక్టోబర్ 20, ప్రజాపాలన :తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో పెద్దన్నగా క్రియాశీలక పాత్ర వహించి గౌరవ కేసీఆర్ వెన్నంటి నడిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి అనునిత్యం పేద వారి శ్రేయస్సు కోసం కార్మికుల శ్రేయస్సుకోసం పాటువడిన వ్యక్తిగా మంచి ఆలోచన కర్త గా సమన్వయకర్తగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి హోం శాఖ మాత్యులు గా కార్మిక శాఖ మాత్యులు గా కూడా విశిష్ట సేవలు అందించిన స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి అకాల మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు22. 10 2020 నాడు మద్దెల మాట్లాడుతూ రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ నాయిని నరసింహారెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలగజేసింది అని బాల్య దశ నుండే సామాజిక ఉద్యమాలలో బలమైన పాత్రను పోషించి ఇందిరమ్మ ఎమర్జెన్సీ కాలంలో దాదాపు రెండు సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపి అనునిత్యం కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలు చేస్తూ ఎన్నో అసంఘటిత కార్మిక సంఘాలకు అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించి కార్మిక బంధువుగా చారిత్రాత్మక సేవలందించారని మద్దెల కొనియాడారు

నాయిని తో మద్దెల కు అనుబంధం HMSకార్మిక సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నటువంటి నాయిని సింగరేణి సమస్యలపై పలుమార్లు కొత్తగూడెం వచ్చిన సందర్భంగా మీా కార్మిక సంఘంలో నాయిని కి కుడిభుజంగా ఉన్నటువంటి నా సొంత అన్నగారైన మద్దెల శంకర్ పై అభిమానంతో పలుమార్లు తన ఇంటికి వచ్చి భోజనం చేసినారు అని మద్దెల గుర్తు చేసుకున్నారు అంతేగాక తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ హోం శాఖ మాత్యులు గా ఉన్న సమయంలోనూ పలుమార్లు కలిసి పలు సమస్యలపై వారికి విన్నవించి నఅనుబంధాన్ని మద్దెల ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకున్నారు బుల్లెట్ నరసన్న గా పేరుగాంచిన స్వర్గీయ నాయిని అటు కార్మికుల శ్రేయస్సుకోసం ఇటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం పెద్దన్న పాత్రలో చేసిన త్యాగాలు తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు అందరి హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతాయి అని మద్దెల ప్రశంసించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ గొల్లపల్లి దయానంద్ రావు హైదరాబాద్ నుండి టెలిఫోన్లో తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మద్దెల తో బాటు సంఘ సభ్యులు మందా హనుమంతు చంద్రగిరి గోపీచంద్ సబ్బవరపు మధుసూదన్ చిన్నికె సైమన్ ప్రముఖ సీనియర్ న్యాయవాది అబ్దుల్ రజాక్ గౌరవాధ్యక్షులు నయీామ్ కురేషి సంఘ సలహాదారులు సింగరేణి లైసన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ కోదాడ శ్రీనివాస్ పి సురేందర్ మాడిశెట్టి శ్రీనివాస్ కుడిక్యాల సమ్మయ్య అల్లి శంకర్ టీ ధనరాజ్ బొమ్మిడి మల్లికార్జున్ అంతోటి పాల్ కె నవతన్ మేదర వెంకట ముత్యం పిల్లి శ్రీను లావుడియా సత్య నారాయణ రాజేష్ నాయక్ రమేష్ నాయక్ మూడు బాలు గణేష్ శోభన్ వాసం రామకృష్ణ కొమరం బుచ్చయ్య జగన్ అంతోటి రాజు శనగ లక్ష్మణ్ తోత పా ష టీ జోసెఫ్ స్టీవెన్ లాజరస్ పాల్గొన్నారు

# సీబీఐకి మహారాష్ట్ర ప్రభుత్వం షాక్

ముంబై, అక్టోబరు 22, :సీబీఐకి మహారాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సీబీఐకి ఇచ్చిన సాధారణ అనుమతిని బుధవారం ఉపసంహరించుకుంది. దీంతో ఆ రాష్ట్రంలో సీబీఐ కేసుల దర్యాప్తునకు ఆటంకం ఏర్పడనుంది. తాజా నిర్ణయంతో ఏదైనా కేసులో దర్యాప్తు చేయాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీబీఐ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కేసును తీవ్రతను బట్టి అనుమతి ఇవ్వాలా? వద్దా అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇప్పటికి పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు సీబీఐకి సాధారణ అనుమతిని ఉపసంహరించుకున్నాయి. బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు కొనసాగుతున్న వేళ, బిహార్ ప్రభుత్వం సిఫార్సుతో ఈ కేసును సీబీఐకి అప్పగించారు. కానీ, తాజాగా మారిన పరిణామాల నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టీఆర్పీ కుంభకోణం కేసులో దర్యాప్తు చేపట్టాలని యూపీ పోలీసుల విజ్ఞప్తితో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ కేసును సీబీఐ చేపట్టిన మర్నాడే మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వెలువడటం గమనార్హం. తాజా నిర్ణయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మధ్య కొనసాగుతున్న విబేధాలు తారాస్థాయికి చేరాయి. రిపబ్లిక్ టీవీ, మరో నాలుగు ఛానెళ్ల రేటింగ్‌ల కోసం అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో ముంబై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం ముఖ్య సలహాదారు అజయ్ మెహతా, అదనపు ముఖ్య కార్యదర్శి ఆశిష్ కుమార్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీబీఐకి అనుమతి నిరాకరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1946 ప్రకారం.. సీబీఐ దర్యాప్తునకు ఒక రాష్ట్రం అనుమతి తప్పనిసరి.


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 23, అక్టోబరు 2020


## శాశ్వత పరిష్కారమేది..?

''అల్టిమేట్ పరిష్కారం వెతకాలి, వెతుకుతాం'' అన్నారు తెలంగాణ పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు. ప్రస్తుతం తమ దృష్టి తక్షణ సహాయ కార్యక్రమాల నిర్వహణపై, మరింత వర్ష సూచన కారణంగా నష్టనివారణపై, ముఖ్యంగా ప్రాణనష్ట నివారణపై కేంద్రీకరించామని ఆయన చెప్పారు. నిజమే. హైదరాబాద్ సాంత్వనకు తక్షణం జరగవలసింది జరగాలి. బాధితులను ఆదుకోవాలి. ధ్వంసమయిన పౌరవసతులను పునరుద్ధరించాలి. సాధారణ జనజీవనం ఏర్పడటానికి ఏమి చేయడం అవసరమో అదంతా చేయాలి. కానీ, ప్రభుత్వం అన్నది చాలా పెద్దది. విపత్తు నివారణ చర్యల్లో నిమగ్నమవుతున్నంత మాత్రాన, ప్రభుత్వానికి చెందిన బౌద్ధిక విభాగాలు తమ కర్తవ్యాన్ని నెరవేర్చకుండా ఉండనక్కరలేదు. భారీ వర్షాల వల్ల అతలాకుతలమైన ప్రజాజీవనం తక్షణ స్పందనను కోరుకుంటున్నట్టే, శాశ్వత పరిష్కారాన్ని కూడా, ఈ పర్యాయం మరింత అధికంగా, కోరుకుంటున్నది. హైదరాబాద్‌లో నీరు చుట్టుముట్టి, బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన అనేక నివాస ప్రాంతాలలో పరామర్శకు వచ్చిన ప్రజాప్రతినిధులను ప్రజలు ఎంత ఆగ్రహంతో, ఆవేదనతో నిలదీస్తున్నారో చూస్తున్నాము. ఆ నిలదీతలో ప్రజలు ఈ పరిస్థితికి తాము గుర్తించిన కారణాలను కూడా ఏకరువు పెడుతున్నారు. భూముల కబ్జాలోనూ, నీటివరదకు అడ్డుగా జరిగే నిర్మాణాలలోను ప్రజాప్రతినిధుల ప్రమేయాన్ని వాళ్లు ప్రస్తావిస్తున్నారు. త్వరలో నగరపాలక సంస్థకు జరిగే ఎన్నికలను ఎదుర్కొనవలసిన కార్పొరేటర్లు అనేకమంది, నిరుత్తరులుగా వెనుదిరుగుతున్నారు. నిజమే, విపరీతంగా వర్షం పడింది. నూటా నాలుగేళ్ల తరువాత ఇంతటి వర్షం పడింది. కాబట్టి ఇది వైపరీత్యమే. కానీ, ఆ కారణం వెనుక తలదాచుకోవడం కష్టం. ఇంత వర్షం రానప్పుడు కూడా నగరం ఏమీ మెరుగుగా లేదు. చిన్న వానకు కూడా రోడ్లు మడుగులు కావడం, ట్రాఫిక్ స్తంభించడం నగరవాసులకు తెలిసిన విషయమే. ముఖ్యమంత్రి స్వయంగా వ్యాఖ్యానించినట్టు, చెరువు మట్టం లోపల కట్టిన నివాసప్రాంతాలలోకే నీరు వచ్చి చేరింది. అటువంటి నివాసాలు ఏర్పడడం మానవ తప్పిదమే. ఎటువంటి ప్రణాళికా లేకుండా, అలనాటి డ్రైనేజి వ్యవస్థ మీద మోయలేని భారం వేయడం విధాన తప్పిదమే. మానవతప్పిదం ఉన్నదని మంత్రి కూడా అంటున్నారు. ఈ తప్పు ఒకరిది కాదు ఒక ప్రభుత్వానిది కాదు, అని అంగీకరించవచ్చు. అన్ని ప్రభుత్వాలూ, అన్ని నగరపాలక సంస్థలూ, ధనలాలసులైన భూవ్యాపారులు, ఇతరుల పట్లా, తమ పట్లా కూడా బాధ్యత లేకుండా కొనుగోళ్లు, నిర్మాణాలూ చేసిన మధ్యతరగతి, ఎగువ తరగతి జీవులు%--% అందరూ బాధ్యులే. అట్లాగని, వేలును శూన్యంలోకి చూపలేము. సమష్టి బాధ్యత అని చెప్పి ఎవరూ బాధ్యత తీసుకోకుండా ఉండడాన్ని అనుమతించలేము. గత ప్రభుత్వాల మంచిచెడ్డలను, ఆర్థిక వ్యవహారాల లెక్కలను, సగంలో ఉన్న ప్రాజెక్టులను ఎట్లాగైతే అనంతర ప్రభుత్వం తీసుకుంటుందో, ఈ పరంపరాగత విషాదానికి పరిష్కారాన్ని కూడా ఇప్పుడున్న ప్రభుత్వమే తీసుకోవాలి. ఒక దుస్థితిలోకి పడిపోయినప్పుడు, తమను తాము వెక్కిరించుకోవడం, నిష్ఠూరంగా పాలకులనో, దేవుళ్లనో నిందించడం ప్రజలు చేస్తారు. మొన్నటికి మొన్న దుర్గం చెరువు తీగెల వంతెన చూసి, హైదరాబాద్ కిరీటంలోకి మరొక విహార మణి చేరిందని అంతా సంతోషించారు. వెంటనే, వరదలు వాస్తవ స్థితిని తెలియజెప్పాయి. సామాజిక మాధ్యమాలలో కొందరు అడుగుతున్నారు, ఎప్పటినుంచో ఉన్న సమస్య కదా, దీనికి ఎందుకు ప్రాధాన్యం ఇవ్వలేదు? ఫ్లయ్ఓవర్లను, పర్యాటక ఆకర్షణలను, ఇప్పుడు కొత్తగా సచివాలయ భవనాలను నిర్మిస్తున్నారు కదా, హైదరాబాద్ జలవ్యవస్థ చికిత్స ఎందుకు ప్రభుత్వాల ప్రాధాన్యాలలో లేదు? అన్ని ప్రభుత్వాలను కలిపి మాత్రమే కాదు, విడిగా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూడా ప్రత్యేకంగా అడగవలసిన ప్రశ్న. ఎందుకంటే, గత ప్రభుత్వాలకు సమస్య తీవ్రత తెలియదు. సమస్య కారణాలతో వాటికి ఏకీభావం ఉన్నదో లేదో తెలియదు. కానీ, తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నది. కాబట్టి, బాధ్యత కూడా అధికంగా ఉన్నది. 2016 సెప్టెంబర్‌లో కూడా భారీ వర్షాలు కురిశాయి. మళ్లీ అందరూ 1908 వరదలను యథావిధిగా తలచుకున్నారు. అప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఏమన్నారు? నాలాల మీద, వరదనీటి కాల్వల మీద కట్టిన అక్రమనిర్మాణాల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విశ్వేశ్వరయ్య రూపొందించిన తరువాత నగర డ్రైనేజి వ్యవస్థను తిరిగి విస్తరించింది లేదని అన్నారు. దౌర్భాగ్యమైన నగర ప్రణాళికారచనను తప్పు పట్టారు. 11వేల కోట్లు కావాలి, నాలుగైదేళ్ల సమయం కావాలి, మొత్తం 28 వేల ఆక్రమణలను తొలగిస్తాము%--% అన్నారు. నాలుగేళు అయింది. నాలా ఆక్రమణల తొలగింపు ప్రయత్నం ఆరంభశూరత్వమే అయింది. ఆక్రమణలు ఇంకా పెరిగి ఉంటాయి. ఇతరుల తప్పులకు సంజాయిషీ ఇవ్వనక్కరలేదు కానీ, తామెందుకు ఏమీ చేయలేకపోయారో వివరణ ఇవ్వడం ఈ ప్రభుత్వం బాధ్యత.

# అరువు తెచ్చుకున్న భావజాలాలే కొంపలు ముంచుతున్నాయి -ఎఐడిఆర్ఎఫ్

## దళిత పదం ఇప్పుడే ఎందుకు వివాదం అవుతుంది ?

## అసలు “దళిత” పదం యొక్క మూలాలు ఎక్కడివి ?

మన దేశంలో ఉన్న భాషలను పరిశీలించి నట్లైతే వాటిని రెండు భాషా కుటుంబాలుగ విభజించ వచ్చు. అందులో ఒకటి ఇండో-యూరోపియన్ భాషా కుటుంబం, రెండవది అసలు సిసలైన ద్రవిడ భాషా కుటుంబం.బి“సంస్కృత భాష “ హిబ్రూ, లాటిన్ భాషా కుటుంబానికి చెందినది. సంస్కృతానికి ద్రవిడ భాషలకు ఎలాంటి సంబంధం లేదు. సంస్కృతం ద్రవిడ భాషలకు తల్లి వంటిదని చెప్పేవారు జ్ఞాన శూన్యులు, అవివేకులు.దలాల్, దలాహి, దలియ్యా, డాలియా, దిలాన్ పదాలు హిబ్రూ బైబిల్ (పాత నిబంధన)లో ఉన్నాయి.వేలాడ దీయండి, తక్కువ వారు,క్షీణించటానికి, బలహీనంగా అనే అర్థంతో, పాత నిబంధన గ్రంథములో బానిసలైన హెబ్రీయులను పిలవడానికి ఉపయోగించిన పదాలు అవి. దళిత అనే పదం న్యాయాధిపతులు, యోబు, కీర్తనలు, సామెతలు, యెషయా గ్రంథాలలో ఉన్నది. స్థూలంగా ‘దళిత’ అంటే కత్తిరించిన, విడిపోయిన, విరిగిన, చిరిగిన, చెల్లాచెదురైన, చూర్ణం చేయబడిన, నాశనం చేయబడిన వారు అని అర్థం. యాదృచ్ఛికంగా, హీబ్రూ భాషలో ‘దాల్’ అనే మూల పదానికి తక్కువ, బలహీనమైన, పేద అని అర్థం వుంది. బైబిల్లో, ఈ పదం వివిధ రూపాలలో ఏమీ లేని లేదా నిస్సహాయులైన అనే అర్థంలో బానిసలకు ఉపయోగించబడ్డాయి.లిబియురేషియా నుండి మన భారత దేశానికి దండెత్తి వచ్చి, ఈ దేశ మూలవాసులను ఓడించిన ఆర్యులు, వారికి అవమానకరమైన గుర్తింపులు ఇచ్చారు. మూల్నివాసుల ధిక్కారస్వరాన్ని అవహేళన చేస్తూ, దాస, దస్య, రాక్షస, పిశాశ, మూతిబా, పుళింద, చండాల, అనాస, అనార్య, అసుర, అవర్ణ, నిషాదులు, పంచమ, నీచులు, హరిజన్ లాంటి అంటరాని అనే పేర్లు పెట్టారు. ప్రతి పదానికి గుర్తింపుకు ఓ చరిత్ర, నేపథ్యం ఉన్నాయి, ఉంటాయి. పంజాబ్‌లోని చురా, భంగి బీ హిందీలో లాల్ బేగి బీ మరాఠీలో మహర్ బీ తెలుగులో మాల బీ తమిళంలో పరయ బీ మలయాళంలో పులయన్.బిఆర్యులు -స్వచ్ఛమైన పవిత్రమైన వారమనే అహంభావం, మూల్నివాసీలు -అశుద్ధమైన అపవిత్రమైన వారు అనే హీనత్వ భావన అంతర్లీనంగా వుంటుంది. ఈ అవమానకర మైన లేబుళ్ళకు ప్రతిస్పందనగా, అంటరాని వారు దళిత’ అనే పదం ఎంచుకున్నారు. ఇది వారి జీవిత స్థితిని వారి కష్టాల్ని సూచిస్తుంది. ఈ పదం వారి గత స్వీయ-గుర్తింపును తిరిగి పొందాలనే ఆశకు ప్రతీకాత్మక వ్యక్తీకరణ. ఈ రోజు దళితులను, అవమానకరమైన దరిద్ర జీవితానికి బంధించినది గాక వారిని కలుషిత మనుషులుగా భావిస్తే, అందుకు కారకులైన దళితేతరులనే ఈ అమానవీయతకు దుర్మార్గనికి ప్రతినిధిలుగా చూడాలి. గవర్నమెంట్ ఆఫ్ మెడ్రాస్ లోని లా జనరల్ డిపార్ట్మెంట్ 25 మార్చి 1922 లో జారీ చేసిన జీవో నెం. 817 ప్రకారం, -పంచములను ద్రవిడ, ఆది ద్రవిడ, ఆది ఆంధ్ర గా పిలవాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకా వివరంగా చెప్పాలంటే, తమిళనాడులో పరయాలని పిలువబడుతున్న వారిని ఆది ద్రవిడగా, ఆంధ్రలో పంచములని పిలువబడుతున్న ఆది ఆంధ్రగా, అక్కడా ఇక్కడా వున్న ఇతర నిమ్నకులాలను ద్రవిడులుగా పిలవాలని ఆ ప్రభుత్వ ఉత్తర్వులు తెలువు తున్నాయి.‘షెడ్యూల్డ్ కులాలు’ ‘షెడ్యూల్డ్ తెగలు’ అనే గుర్తింపులు బ్రిటిష్ వారిచ్చినవి. ఇది రాజకీయంగా సామాజికంగా నిర్దిష్టమైన అర్థం లేని తటస్థ పదం. నిజానికి, దీనికస్సలు అర్థమే లేదు. అంటరాని కులాలన్నింటిని ఒక పట్టిక (షెడ్యూల్)లో పెట్టి అంటరాని కులాల పట్టిక అని అనడం భావ్యం కాదు గనుక ఆ పట్టిక లోని కులాలను షెడ్యూల్డ్ కులాలు అన్నారు. అదే క్రమంలో షెడ్యూల్డ్ జాతులని జనజీవితానికి దురంగా వున్న జాతు(ట్రైబ్స్) లను పేర్కొన్నారు. ఇండియన్ గవర్నమెంట్ యాక్ట్ 1935 ప్రకారం, అస్పృశ్యులు అనే గుర్తింపుకు పర్యాయ పదంగ వున్న “దళిత” పదాన్ని నిషేధించి వారిని షెడ్యూల్ కులాలనే పిలవాలని చట్టం కూడా చేయబడింది. అంటరాని వారికి గాంధీ %డ% కాంగ్రెసు ఏమి చేసింది అనే అంబేడ్కర్ గారి తొమ్మిదవ వాల్యూంలోని 398 పేజీలో పుట్ నోట్స్ గ ఈ వివరాలను ఆయనే ఇచ్చినారు. 1932లో %వీఖ% గాంధీ దళితులకు ‘దేవుని పిల్లలు’ అనే అర్థంతో ‘హరిజన్’ (హరింజన్) అని పేరు పెట్టారు. తండ్రి ఎవరో తెలియని దేవదాసీ పిల్లలను “దేవుడి పిల్లలని” నాటి సమాజంలో సంబోధిస్తున్న చందాన వున్న హరిజన్ అనే పేరును %ూజ%లకు, గాంధీ పెట్టడాన్ని డాక్టర్ అంబేడ్కర్ తీవ్రంగా వ్యతిరేకించి నిషేధింప జేశారు. ఆ క్రమంలోనే, జనవరి 22, 1938న, డా. అంబేడ్కర్ హరిజన పదప్రయోగానికి నిరసనగా, బొంబాయి శాసనసభ నుండి బాయ్ కాట్ చేసి బయటికి వచ్చారు. బ్లాక్ పాంథర్ పార్టీ (బిపిపి) అనేది స్వీయ రక్షణార్థం, ప్రత్యేకించి కళాశాల విద్యార్థుల కోసం బాబీ సీల్ అధ్యక్షతన హ్యూ పి. న్యూటన్ చే అక్టోబర్ 1966లో అమెరికా లోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఓక్లాండ్ నగరంలో స్థాపించ బడిన నల్లజాతీయుల రాజకీయ సంస్థ. ఫాంథర్స్ (చిరుతపులి) అనే అరువు మాటను ఉపయోగించి మహారాష్ట్ర లోని మహర్లు, కుల వివక్షను ప్రతిఘటించ డానికి పెట్టుకున్న సామాజిక సంస్థ-దళిత పాంథర్స్. ఈ సంస్థను మే 29, 1972 న భారతదేశంలోని మహారాష్ట్రలో నామ్ దేవ్, ధసల్, రాజా ధలే మరియు జె.వి.పవార్ స్థాపించారు. దళిత ఫాంథర్స్ 1970 నుండి 1980 వరకు కొనసాగింది. దీనిలో అనేక మంది దళిత-బౌద్ధ కార్యకర్తలు చేరారు. మహారాష్ట్రలోని మహర్ కుల సంఘంలో సభ్యుడైన అమరావతి జిల్లాకు చెందిన పంకజ్ మెష్రామ్, దళిత అనే పదం అవమాన కరమైనదని భావించి నిషేధించాలని బొంబాయి హైకోర్టుకు అప్పీల్ చేశారు. ఈ ఏడాది జనవరిలో మధ్యప్రదేశ్ హైకోర్టు గ్వాలియర్ బెంచ్ ప్రభుత్వం దళిత అనే పదాన్ని వాడటం మానేయాలని కోరింది.‘దళిత’ అనే పదాన్ని నిషేధిస్తూ, దళితులు అని అనడం, ఆ పదప్రయోగంపై వున్న వివాదం చాలా పాతదని వ్యాఖ్యానించింది. సామాజికన్యాయ మంత్రిత్వ శాఖ, హోం మంత్రిత్వ శాఖ 1982 ఫిబ్రవరి 10న జారీ చేసిన ఉత్తర్వు. తదనంతరం 1990 ఆగస్టు 18న నాటి సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఇప్పుడు సామాజిక న్యాయం మరియు సాధికారత) అధికారిక ఉత్తర్వులలో రిజిస్టర్ లలో ‘షెడ్యూల్డ్ కులం’ లేదా దాని అనువాదాన్ని మాత్రమే ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వాలను తెలిపింది. 2008లో, షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ కూడ ఇదే అభిప్రాయాన్ని చెప్పింది. ఈ రెండు ఆదేశాలు ప్రకారం దళిత అనే పదం లేదా గుర్తింపు ఉపయోగించరాదు. దళితులకు, పాలక బిజెపి మధ్య పెద్ద అంతరం ఉంది. అయినా, బిజెపి దళిత మిత్రుడు రామ్‌దాస్ అథవాలే దళిత దారుణాల సమస్యపై బిజెపిని రక్షించ వలసి వచ్చింది. అథవాలే, తన రాజకీయ జీవితాన్ని దళిత పాంథర్స్ కార్యకర్తగా ప్రారంభించడం, యాదృచ్ఛికమే. ఏది ఏమైనా దళిత పదం సామాజిక స్రవంతిలోకి రావడంలో దళిత ఫాంథర్స్ ప్రధాన పాత్ర వహించింది.

మార్చి 27, 2017

“హరిజన్” “ధోబీ” మొదలైన పదాలను తరచుగా ఆదిపత్య కులాలు అవమానం, అపహాస్యం చేయుటకు ఉపయోగిస్తారని “అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఆర్.కె.అగర్వాల్ మరియు అశోక్ భూషణ్ ధర్మాసనం తెలిపింది. ''ఈ దేశ పౌరులుగా, మనం ఎప్పుడూ మనసులోనైన ఏ వ్యక్తుల్ని, సమాజాన్ని అవమానించకూడదు. తక్కువ చూడకూడదు. మరియు ఎవరి భావాలను గాయపరచ కూడదు'' అని న్యాయమూర్తులు తెలిపారు.

ది:15 నవంబర్ 2018

మీడియాలో “దళిత” అనే పదాన్ని పూర్తిగా నిషేధించలేమని, ప్రింట్ మీడియాను నియంత్రించే సంస్థ అయిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీర్పు ఇచ్చింది.‘దళిత’ అనే పదాన్ని ఉపయోగించడాన్ని నిషేధించే ఆదేశాలు / ఉత్తర్వులు జారీ చేయకపోవటం మంచిదని పిసిఐ చైర్మన్ జస్టిస్ సి.కె. ప్రసాద్ అన్నారు.లి

ది:ఫిబ్రవరి 18, 2019

దళిత’ అనే పదాన్ని మీడియా ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తే సుప్రీం కోర్టు తిరస్కరించింది. పిటిషనర్లు ‘సంబంధిత అధికారులను’ సంప్రదించాలని సూచింది.లి

దళిత పదం ప్రమాదకర మైనదా ? లేక హిందూ పదం ప్రమాదకర మైనదా ?

3.5%మే వున్న మైనారిటీ బ్రాహ్మణులు, హిందూ పదంతో మెజార్టీ అవ్వటానికి ప్రయత్నం చేయడం లేదా? దళిత పదంతో ఈ దేశ మూల నివాసులైన 85% ప్రజలను మెజార్టీగా చేయడం తప్పవుతుందా?లి

బి”హిందువుగా జీవించు, హిందువునని గర్వించు” అసలు ఆ హిందూ అనే పదం ఎక్కడి నుండి వచ్చింది., దానికి అర్థం ఏంటి అనేది తెలిస్తే పై వాక్యం ఉపయోగించే వారు సిగ్గుతో చావడం ఖాయం.బి

హిందూ మత మూల గ్రంధాలయిన వేదాలు, పురాణాలు, రామాయణ భారత ఇతిహాసాలలో ఎక్కడా కూడా హిందూ అనే మాట ప్రస్తావించ బడలేదు. మరి వారి భాషలో హిందూ అనే పదానికి అర్థం ఏంటో ఇప్పుడు చూద్దాం !

1. 1964 లో లక్నో లో అనువదించిన పార్శీ నిఘంటువు లుఘాట్-ఇ-కుశ్వాహరీలో హిందూ యొక్క అర్థరొచోర్ (దొంగ), డాకూ (బందిపోటు), రాహ్జన్ (దారికాచి దోపిడీ చేయువాడు), గులామ్ (బానిస)

2. ఉర్దూ నిఘంటువు, ఫిరోజ్-ఉల్-లోఘాట్ మొదటి భాగం 615 పేజీలో హిందూ అంటో కాలా(నల్లవాడు), సియా ఫామ్ (నల్ల రంగు), బర్ద (వినయం గల బానిస).

3. అరబిక్ నిఘంటువు కరీమ్-ఉల్-లుఘాట్ ప్రకారరొ లుచ్చా, లఫంగా శరాబీ ( తాగుబోతు), కాలా (నల్లనివాడు).

హిందు అనే పదం ఏ విధంగానూ సంస్కృత పదము కాకపోవడంతో ఈ పదానికి అర్థం ప్రాచీన సంస్కృత నిఘంటువుల్లో కానీ, వేద వాఙ్మయంలో కానీ దొరకదు.తాము హిందువులం కాదు, కాబట్టి హిందువులకు ఉద్దేశించిన జిజియా పన్నునుండి తమను మినహాయించాలని హుమాయున్ కు ఆర్యులు నివేదించుకున్న సందర్భానికి చారిత్రక ఆధారం వుంది. అల్ బరూనీ రాసిన ముస్లిం రాజుల వంశాని తెలిపే చారిత్రక గ్రంథం “అల్-అత్హార్ అల్-బకియా “ ద్వారా ఆ విషయం తెలుస్తున్నది.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు కరుణానిధిగారు బహిరంగంగా హిందూ పదానికి అర్థం ప్రకటించి నప్పుడు వారిపై ఆర్ఎస్ఎస్ శక్తులు దేశవ్యాప్తంగా అనేక కేసులు వేశారు. ఆ కేసులో పర్షియన్ డిక్షనరీని, ఒక సాక్ష్యంగా ప్రవేశపెట్టడంతో మద్రాస్ హైకోర్టు వారిపై వేసిన కేసులన్నీ కూడా కొట్టివేయడం జరిగింది.పదాలు కూడ ఆయుధాల వంటివే. వాటిని జాగ్రత్తగా, ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉపయోగించాలి.ఎంతో అవమానకరమైన పదాన్ని హిందువులు ఈనాటికీ ఆత్మ గౌరవ చిహ్నంగా వాడుతున్నారు. ఆ పద ప్రయోగం యొక్క వ్యూహం ఏమిటో తెలుసుకుంటేనే, సామాజిక పోరాటంలో విజయం సాధిస్తాం.‘దళిత’ అనే పదానికి రాజ్యాంగ బద్ధమైన గుర్తింపు పొందే పరిస్థితి లేకపోవచ్చని ప్రభుత్వాలు మరియు న్యాయస్థానాలు అభిప్రాయ పడుతున్నప్పటికీ, ఈ అంశంపై



Government of Madras

LAW (GENERAL) DEPARTMENT

G.O. No. 817, 25th March 1922

Legislative Council Resolution—January 1922

Adoption of terms ‘Adi-dravida’, ‘Adi-andhra’ and ‘Dravida’ for Panchamas.

Order—No. 817, Law (General), dated 25th March 1922.

At the meeting of the Legislative Council held on the 20th January 1922, the following resolution was passed :—

“That this Council recommends to the Government that the terms ‘Panchama’ or ‘Paraya’ used to designate the ancient Dravidian community in Southern India should be deleted from Government records, etc., and the term ‘Adi-dravida’ in the Tamil and ‘Adi-andhra’ in the Telugu districts be substituted instead.”

2. On behalf of the Government an undertaking was given that the Government would have no objection to call the members of this community ‘Adi-dravida’ in the Tamil, ‘Adi-andhra’ in the Telugu districts and particular members of the community ‘Dravidas’, if they prefer to be so called, but that it would not be possible to re-edit the old records. The Government accordingly direct that the following terms shall in future be adopted in place of ‘Panchama’ or ‘Paraya’ or similar terms in all official documents :—

‘Adi-dravida’ in the Tamil, ‘Adi-andhra’ in the Telugu districts and ‘Dravida’ if any member of the community prefers to be so called.

(By order of the Governor in Council)

R. RAMACHANDRA RAO,
Secretary to Government.

To the Departmental Heads of ... Collectors and District Judges.
Copy to the File.

సమాజంలో ఉన్న అభిప్రాయాలు ఏమిటి? ‘దళిత’ పదానికి దూరంగా ఉండ వలసిన పరిస్థితి ఉందా ? బాబా సాహెబ్ మనల్ని ఎప్పుడూ దళితులుగా పేర్కొన లేదు. సంబోధించ లేదు. సమాజంలో ‘అణగారిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అనే మాట్లాడారని, నాలాంటి వాళ్లు చెప్పవచ్చు.ఎస్సీఎస్టీ కులాలని పాలన విషయాలలో అధికార పత్రాలలో ఉపయోగిస్తుండగా, దళితులను రాజకీయ శక్తిగా మార్చడానికి దళిత వర్గ సభ్యులు ఆ పదాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వం స్వేచ్ఛను కించపరచ కూడదు. తమను తాము గుర్తించుకోడానికి సంస్థలు, సమూహాలు ఉపయోగించే పదాలను ప్రభుత్వాలు తిరస్కరించ కూడదు.

దళిత పదం అనుమతించ కుండా ఉండటానికి ప్రజాదరణ పొందిన దళిత పదం తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని భావించవచ్చు.పదాలు ముఖ్యమైనవి. ఈ రోజు దళిత సమాజం ప్రతిచోటా ఉంది. మరియు వాటిని గురించి నివేదికల్లో ఉపయోగించ బడుతున్న పదాలు బహ సున్నితంగా అస్పష్టంగా ఉంటుంది. నిన్నటి వరకు హిందీ నివేదికలు ‘దబాంగ్స్ దళితులను కొట్టాయి’ అని చెబుతాయి, ఈ రోజు మనం సార్వభౌమ అనే పదాన్ని ఉపయోగించు కునేంతవరకు వెళ్తాము. ఎస్సీ, ఎస్టీ అనే పదంతో ‘దళిత’ అనే పదంతో ముసుగు వేస్తే, అన్యాయానికి గురైన సమాజం గురించి నిర్దిష్ట వివరాలతో మాట్లాడకుండా ప్రజలను అది నిరోధిస్తుంది. మంచికో, చెడుకో మీడియా ద్వారా షెడ్యూల్డ్ తెగలకు ఆదివాసులని, షెడ్యూల్డ్ కులాలకు దళితులని, బీసీలకు బహుజనులని విస్తృత ప్రచారం లభించింది. ఆ గుర్తింపులు ప్రజలు, సంస్థలు, సంఘాలు ఆమోదించాయి. నేనేదో దళిత రైట్స్ లో పనిచేస్తున్నాను కాబట్టి దళిత పదాన్ని సమర్థిస్తున్నట్లు భావించవద్దు. ప్రజల మనసుల్లో బలంగా నాటుకు పోయిన ఈ పదాలను ఇప్పుడు తీసివేయడం కష్టంగా ఉంది.

ఎవరి వాదన వారు బలంగా వినిపించడానికి డిక్షనరీలను కూడా ఇక్కడ ఉదహరించవచ్చు దళిత పదానికి సూర్యరాయాంధ్ర నిఘంటువు ప్రకారం

1. దళమౌజట్టు (కొంత మందితో కూడిన సమూహము)
2. దళమొరేకల సమూహము (పుష్పం)
3. దళమూ అధిక్యము, గొప్పదనము
4. దళితమౌవికసించునది, విరిసినది, చీల్చుకొని అని అర్థం.

దళిత పదానికి సెంటిమెంట్ 200 సంవత్సరాల చరిత్ర, సెంటిమెంట్ ఉంది. రాజకీయ మరియు సామాజికంగా, అణగారిన సమాజానికి ఏకీకృత శక్తిని దళిత పదం అందించింది.మహారాష్ట్ర సంస్కర్త జ్యోతిరావ్ ఫూలే మొదట దళిత అనే పదాన్ని ఉపయోగించారని డాక్టర్ ఆనంద్ టెల్టుంబే చెప్పారు. విద్యా పండితులు గెయిల్ ఓమ్వెట్ దీనిని ‘అణగారిన తరగతులకు దళిత అని హిందీ, మరాఠీ బాషలలో అనువాదంగా ఉపయోగించారు.

అంబేద్కర్ రాజకీయాల్లోకి వచ్చే సమయానికి, కుల సోపానక్రమం దిగువన ఉన్న పెద్ద తరగతి ప్రజలను సూచించడానికి అతను దళితను ఉపయోగించాడు.హరిజన పదాన్ని ప్రభుత్వాలు నిషేధించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి కూడ హరిజన సేవా సంఘం కొనసాగించడం హేయమైనది. దానిని ఎదుర్కొనుటకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ ను1942లో ప్రారంభించారు. దళిత షోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి 6 డిసెంబర్ 1981న స్థాపించబడింది. దళితులు మరియు ఇతర అణగారిన సమూహాల కొరకు మాన్యవర్ కాన్షి రామ్ చేత స్థాపించబడింది.భారత దేశంలో ప్రస్తుతం షెడ్యూల్ కులాల పట్టికలో 1664 కులాలు ఉన్నవి. వీరందరిని ఒక్కటిగా పిలచే మాట దళితులు మాత్రమే. మనకు మనమే ఆ పదానికి గౌరవించుకొని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను.


**బేతాళ సుదర్శనం**
**ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం**
**ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్**
**9491556706**

## నాయిని మృతి టీఆర్ఎస్‌కి తీరని లోటు



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన న్యూస్ :** కేంద్రంలో నాయిని కార్మిక నాయకుడిగా రాజకీయ నేతగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో మిగిలిపోతుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం గొప్పది. ముఖ్యంగా టీఆర్ఎస్‌తో ఆయనకున్న అనుబంధంగా చిరస్మరణీయం. తెలంగాణ తొలి హోంమంత్రిగా నాయిని నర్సింహారెడ్డి పనిచేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగారు. హెచ్ఎంఎస్‌లో సామాన్య కార్యకర్తగా పని చేసిన నాయిని అంచెలంచెలుగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష స్థాయికి ఎదిగారు. అక్కడ నుంచి 1978లో జనతాపార్టీలో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అటు కార్మిక రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ నాయిని నర్సింహారెడ్డి రాణించి రాష్ట్రంలో తనదైనముద్ర వేసుకున్నారు. 1958లో డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆధ్వర్యంలో సోషలిస్టు పార్టీలో సభ్యత్వం పొందారు. ఆయన తండ్రి దేవారెడ్డికూడా సోషలిస్టు పార్టీలో చురుకైన పాత్రను పోషించడంతో ఆయనను పోలీస్‌యాక్షన్‌లో నాడు కాల్చి చంపారు. అప్పుడు నాయిని పెద్దనాన్న కొడుకు అయిన రాఘవరెడ్డితో కలిసి దేవరకొండలో సోషలిస్టు పార్టీని స్థాపించారు. విద్యార్థి దశలో 1956లో వచ్చిన ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ ఉద్యమంలో, ముల్కి పాలన వ్యతిరేక పోరాటంలో, తెలంగాణలో ఆంధ్రాను విలీనం చేయవద్దని జరిగిన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకులు, రాష్ట్ర తొలి హోంమంత్రి, కార్మిక నాయకుడు, టీఆర్ఎస్ సీనియర్ నేత నాయిని నర్సింహారెడ్డి మరణం టీఆర్ఎస్ పార్టీకి అదేవిధంగా తెలంగాణ సమాజానికి తీరని లోటని, తెలంగాణ ఉద్యమంలో ఆయన చూపిన తెగువ మరే నాయకుడు చూపలేదని, మానవతా విలువలు కలిగిన ఒక గొప్ప నాయకుడిని కోల్పోయమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని బూర్గంపహాడ్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి కోరుతూ, నాయిని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,పట్టణ నాయకులు గోనెల నాని , టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బురదమయం నుంచి విముక్తులను చేయండి మహాప్రభో





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ప్రజాపాలన :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి వంటి అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, పల్లెల స్థితిగతుల్లో ఎటువంటి మార్పులు రావడం లేదు, ప్రభుత్వ సదుద్దేశం నిర్లక్ష్యానికి మాటున మరుగున పడిపోతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ అలసత్వంతో పదరాని పాట్లు పడుతున్నమంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. వివరాల్లోకి వెళితే అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని శాంతినగర్, భవానినగర్ రోడ్ల పై వర్షపు నీరు నిలిచి ఉండటం వల్ల, రోడ్లన్నీ బురదమయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు లబోదిబోమంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కి ఎన్ని సార్లు తమగోడు ని చెప్పుకున్నప్పటికీ బురద సమస్యకు పరిష్కారం చూపకపోవడం శోచనీయం గా మారింది. బురద మయమైన రోడ్లపై వాహనాలు నడపాలన్న కాలినడకన వెళ్లాలన్న నరకం కనపడుతుందని, ఇల్లులు అన్నీ కూడా చిత్తడిగా మారి అపరిశుభ్రంగా తయారవుతున్నాయి అని.. బురద కారణంగా వాహనాలు అదుపుతప్పి వాహనదారులు, జారిపడి పాదచారులు గాయాలు పాలయ్యే ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ, పంచాయతీ పాలక వర్గానికి చీమైనా కుట్టినట్లు ఉండకపోవడం దారుణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.. విచిత్రం ఏమిటంటే సిసి రోడ్డు పై గ్రావెల్ పోశారు మరి బురదమయమైన రోడ్ల సమస్యను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికులు బాణావత్ భీముడు తెలిపారు.



మా వీధిలో నడవాలంటే నరకయాతన గా ఉన్నది సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు దుర్గంధం వస్తున్నది సెక్రెటరీ కూడా పట్టించుకోవడం లేదు ఎంపీడీవో తో కూడా మాట్లాడాను అయినా ఇంతవరకూ మా వీధి కొచ్చి చూడని అధికారులు.

**గుణగంటి శ్యాం కుమార్**



వీధుల్లో పారిశుద్ధ్యం పై శ్రద్ధ వహించండి సర్పంచ్ అని విన్నవించినా పట్టించుకోవడం లేదని ఎవరికీ చెప్పలో అర్థం కాక ఆ వీధిలో అలాగే నడుస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**పానుగంటి శివ**

## మాజీ హోంమంత్రి ఇక లేడు



**బాలాపూర్ , ప్రజాపాలన :** మాజీ తెలంగాణ ఉద్యమకారుడు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ...నర్సన్న అని టిఆర్ఎస్ పార్టీ లో కెసిఆర్ నుంచి కింది వరకు అందరూ ఆప్యాయంగా పిలుచుకునే నాయిని నరసింహ రెడ్డి ఇక లేరనే వార్త నమ్మబుద్ధి కావడం లేదు .కరోనా నుంచి కోలుకున్నాక ఇక మాములు మనిషిగా మునుపటి లెక్క బయట తిరుగుతాడనుకుంటే మళ్ళీ హాస్పిటల్ పాలై అక్కడే కన్నుమూయడం విషాదం .మొదట్నుంచి తాను నమ్మిన సిద్ధాంతాలు విలువలకు కట్టుబడ్డ వ్యక్తి.తెలంగాణ రాష్ట్రసమితి ఆవిర్భావం తర్వాత కెసిఆర్ తో తుది శ్వాస విడిచేంత వరకు పనిచేశారు.2014 లో కెసిఆర్ తెలంగాణ తొలి హోం మంత్రి గా పనిచేసే అవకాశం కల్పించారు .మొహం మీదే నిర్మోహాటంగా విషయాలు కుండబద్దలు కొట్టడం నాయిని ప్రత్యేకత .ఉద్యమ కారులు ఏదైనా పనిమీద వెళితే మంత్రిగా తనకు తోచిన సాయం చేసే వారు .తప్పుగా మాట్లాడే కార్యకర్తలను అందరి ముందే మందలించేవారు .మా నర్సన్న శభాష్ అని కెసిఆర్ అనేక సార్లు లలో ప్రశంసించారు ..కేడర్ తో ఆయనకున్న కనెక్టివిటీకి ఓ ప్రత్యేకత ఉండేది ..నాయిని మరణంతో తెలంగాణ టిఆర్ఎస్ లో గొప్ప యోధుణ్ణి కోల్పోయింది అన్నారు.

### నాయిని నరసింహా రెడ్డి మృతి తెరాస పార్టీకి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, అక్టోబర్ 22 (ప్రజపాలన) :** తెలంగాణ ఉద్యమ కారుడు తెలంగాణ రాష్ట్ర తొలి హోం శాఖ మంత్రి కార్మిక నేత నాయిని నర్సింహారెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి కలిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వెన్నుదన్నుగా ఉన్న నాయిని నరసింహ రెడ్డి మరణం తెలంగాణ రాష్ట్రానికి టీఆరెస్ పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. తొలి మలి విడత తెలంగాణ ఉద్యమంలో నాయిని క్రియాశీలక పాత్రను పోషించారని కార్మికుల తరుపున ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో తొలి హోంమంత్రిగా పలు కీలక సంస్కరణలు పోలీస్ శాఖలో తీసుకొచ్చారని తెలిపారు. గంభీరమైన రూపం గొంతు ఉన్న భోళా మనిషిగా ఉండేవారని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గుర్తు చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఏమ్మెల్యే తెలియజేశారు.

## దుబ్బాక ఉప ఎన్నికల ప్రచారంలో సారంగాపూర్ బిజెపి నాయకులు



**సారంగాపూర్, అక్టోబర్ 22 (ప్రజపాలన) :** దుబ్బాక ఉప ఎన్నికల ప్రచారంలో బాగంగా బీజేపీ అభ్యర్థి రఘునందన్ కు మద్దతుగా సారంగాపూర్ బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. జిల్లా అభివృద్ధి దిశ కమిటీ సమన్వయ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆద్వర్యంలో దౌలతబాద్ మండలంలో గడప గడప తిరుగుతూ బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు బద్దెల గంగరాజం ఆనంతుల స్వామి మోదిగం మల్లేష్ కసనవాదా శాంతయ్య దీటి వెంకటేష్ ప్రచారం నిర్వహించారు.

# పండుగ సందర్భంగా ప్రజలు అతి జాగ్రత్తగా ఉండాలి

*- డాక్టర్ ఎల్ భాస్కర్ డిఎంఅండ్హెచ్ఓ*



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 22 ప్రజా పాలన :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ ఎల్ భాస్కర్ అధ్యక్షతన ప్రోగ్రాం అధికారుల సమీక్ష సమావేశం గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ప్రభుత్వ ఆదేశం ప్రకారం త్వరలోనే కొవిడ్-19 వ్యాక్సిన్ రాబోతుంది, ముందస్తుగా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న హెల్త్కేర్ వర్కర్స్ కి వ్యాక్సిన్ ఇవ్వడం కోసం డాటాబేస్ ని ఎక్సెల్ ఫైల్ నందు నమోదు చేసి cvbmsbhk@gmail.com కు ఇమెయిల్ మాత్రమే చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య అధికారులు రిజిస్టర్డ్ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం వారు వెనువెంటనే తమ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి వివరములు (24 కాలవ్స్) ఎలాంటి తప్పులు లేకుండా సూచనల మేరకు ఆన్లైన్లో పంపించాలని, ప్రోగ్రాం అధికారులు పర్యవేక్షణ చేయుచూ అవసరమైన సలహాల్ని సూచన అందజేయాలని చెప్పారు. తదనంతరము వైద్య అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఆయుష్ మరియు అల్లోపతిక్ రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్,మొదలగు ఉద్యోగుల వివరాలను ఎక్సెల్ ఫైల్ ద్వారా (టెంప్లేట్) ఈ మెయిల్ ద్వారా పంపించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పండుగల సందర్భంగా ప్రజలు అందరూ జాగ్రత్త వహించాలని, జిల్లాలో కొవిడ్-19 నిర్ధారణ పరీక్షల ఉధృతం చేసన్తా',కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతున్న సమయంలో నిర్లక్ష్యం వహిస్తే కొవిడ్-19 విజృంభించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా కనీసం 3 మీటర్ల దూరాన్ని పాటించాలి, మాస్కు తప్పనిసరిగా నిండుగా ధరించాలి, పలుమార్లు చేతులను సబ్బుతో కానీ సానిటైజర్ శుభ్రపరుచుకోవాలి. గుంపులు గుంపులుగా ఉండకుండా సమూహాల్లో కి వెళ్ళకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. కాలానుగుణంగా వచ్చే వ్యాధులు అయిన మలేరియా, ఢేంగూ, వాంతులు విరోచనాలు, రక్త విరోచనాలు, కలరా, కామెర్లు, టైఫాయిడ్ మొదలగు వ్యాధుల పై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్యాధికారులు ఐ హెచ్ ఐ పి( సమగ్ర ఆరోగ్య సమాచార వేదిక ఆన్లైన్ రిపోర్టు లను క్రమం తప్పకుండా పంపించాలని, వ్యాధులు ప్రబలకుండా నిఘా చర్యలు పాటించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన్య కార్యక్రమాలను విజయవంతం కొరకు ప్రతి ఒక్కరి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. తదనంతరము జూమ్ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రిజిస్టర్డ్ ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యం నకు కూడా కొవిడ్-19 వ్యాక్సిన్ పంపిణీ విషయంలో ముందస్తు సిబ్బంది యొక్క వివరాలు ఆన్లైన్ చేసే విధానంపైన శిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరిగినది. వారు కూడా త్వరితగతిన వారి ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది యొక్క వివరములు ఆన్లైన్ ద్వారా వెంటనే సమాచారాన్ని ఈ మెయిల్ ద్వారా నిర్ణీత 24 కాలమ్స్ ప్రొఫార్మా లో ఎక్సెల్ ఫైల్ (టెంప్లేట్)లో మాత్రమే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ భాస్కర్ డిఎంఅండ్హెచ్ఓ గారు ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు రిజిస్టర్డ్ ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం - ఎం.డి బషీర్



**వెల్గటూర్, అక్టోబర్ 22 (ప్రజాపాలన) :** దుబ్బాక ఎన్నికల్లో బి.జె.పి అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధిస్తారని భారత ప్రధాని ఏ మోడీ తెలంగాణ బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎం.పీ బండి సంజయ్, కోర్ కమిటీ సభ్యులు గడ్డం వివేక్ స్వామి ఆధ్వర్యంలో బి.జె.పి అభ్యర్థి రఘునందన్ రావు అధిక మెజార్టీతో గెలిపిస్తారని బి.జె.పి రాష్ట్ర నాయకులు ఎం.డి బషీర్ వెల్గటూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల ప్రచారం కోసం కోర్ కమిటీ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో వెల్గటూర్ బి.జె.పి నాయకులు తుఫాన్ ప్రాంతంలో అభ్యర్థి రఘునందన్ రావు మద్దతుగా ప్రచారం నిర్వహించామని ఆయన అన్నారు. తె.రా.స మంత్రి హరీష్ రావు బి.జె.పి పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు..ఎన్ని భయభ్రాంతులకు గురి చేసిన దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్రావు గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక గెలుపు విజయోత్సవ ర్యాలీ ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అమిత్ షా పుట్టినరోజు వేడుకను పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసినారు వెల్గటూర్ బి.జె.పి మండల శాఖ అధ్యక్షులు తంగళ్ళపల్లి చక్రపాణి, రాజారామ్ పల్లి ఎం.పీ.టీ.సీ బి.జె.పి సీనియర్ నాయకులు గాజుల మల్లేశం, అంబాజీపేట నేతకాని సంఘం అధ్యక్షులు జాడీ రాజేశం, బుద్ధి బాబు, గుమ్మల సతీష్, దేవి జనార్ధన్, నరసింహాచారి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్గటూర్, అక్టోబర్ 22 (ప్రజాపాలన) :** వెల్గటూర్ మండలంలోని స్తంబంపల్లి గ్రామానికి చెందిన సుద్దాల చెందు, అలియాస్ చెంద్రయ్య దుబాయ్ లో గుండె పోటుతో మృతి చెందాడు. ఈ మేరకు గురువారం మండలంలోని ఎంపీటీసీల సహకారంతో ఎం.పీ.టీ, సీల ఫోరం మండల అధ్యక్షుడు పొడేటి సతీశ్ మృతుని కుటుంబానికి రూ. 5000లు ఆర్థిసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కునమల్ల లక్ష్మి లింగయ్య, యం.పి.టి.సి ల ఫోరం అధ్యక్షుడు పోడేటి సతీష్, కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, వైస్ యం.పి.పి ముస్కు కవిత దేవేందర్ రెడ్డి, యం.పి.టి.సి సభ్యులు గొల్లపెల్లి శ్రీజ మల్లేశం, ముగాల రాజేశ్వరి సత్యం, పెద్దూరి హరిక భరత్, లక్కాకుల రాణి శ్రీనివాస్, సప్ప జ్యోతి రాజు, చాటకొల్ల మల్లేశ్వరి రాయమల్లు పాల్గొన్నారు.

# నూతన ఉమెన్స్ కానిస్టేబుల్స్‌కు శిక్షణ తరగతులు



**జగిత్యాల, అక్టోబర్ 22 (ప్రజపాలన):** జగిత్యాల జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆదేశాల మేరకు జిల్లాకు నూతనంగా వచ్చిన ఉమెన్ కానిస్టేబుల్స్ కు శిక్షణ తరగతులు నిర్వహించారు. పోలీస్ శాఖ అవలంబిస్తున్న నూతన టెక్నాలజీకి సంబందించిన ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్పీ కె. సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పోలీస్ శిక్షణ అనంతరం విధుల్లో చేరుతున్న పోలీసులు అంకిత భావంతో సమాజానికి సేవ చేయాలని ఉద్యోగం పొందడానికి మీరు చేసిన కృషిని ఎప్పుడు మర్చి పోకుండ అదే కృషిని ఉత్సాహాన్ని విధులు నిర్వహించడానికి పాటుపడాలని కోరారు. ఒక పోలీస్ అధికారిణిగా ఎంపికైన ఉద్దేశాన్ని ఎప్పటికి మర్చిపోవద్దని క్రమ శిక్షణగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కానిస్టేబుల్స్ కు సూచించారు. ఎస్పీ గారి యొక్క ఆదేశాలమేరకు పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న సీసీటిఎన్ఎస్ టిఎస్ సిఓపి డయల్ 100 మరియు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించవలసిన విధులు రిసెప్షనిస్ట్ స్టేషన్ రైటర్ బ్లూ కోట్ విధుల పట్ల అవగాహన పెంచుకొని 4 వారాల శిక్షణ కాలాన్ని సరైన విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ సూచించా రు. శిక్షణ కార్యక్రమంలో ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**వలిగొండ, ప్రజాపాలన :** మండల పరిధిలోని అరూర్ గ్రామంలో భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో చాడ అండాలు,దేశపాక లక్ష్మమ్మకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను స్థానిక సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు నర్సింహ,బత్తిని నాగేష్,పైళ్ల బుచ్చిరెడ్డి,వి ఆర్ ఏ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనజీవన స్రవంతిలో కలిసిన మరొక నక్సలైట్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన :** భద్రాచలం సబ్ డివిజన్ పోలీస్:... కమలాదేవి అలియాస్ సంధ్య నిషేధిత మావోయిస్టు పార్టీ శబరి డిప్యూటీ కమాండర్ ( ఏ సీఎం) ఈరోజు భద్రాచలం ఏఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర ఐపిఎస్ గారు ముందు లొంగిపోయింది 2014లో ఈమె సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రకాష్ ఏరియా కమిటీ బలంతో చేరి నిషేధిత మావోయిస్టు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది 2016 నుండి ఇ 17వరకు మావోయిస్టు చర్ల నాయకత్వంలో ఆమెకు గార్డుగా పని చేసింది 2017 నుండి 19 వరకు శబరి కమాండర్ గా పనిచేసింది. 2019 నుండి 20 మధ్య కొంతకాలం శబరీ ఐ /సి కమాండర్ గా కూడా పని చేసింది.మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక పార్టీలో పని చేయడానికి ఆసక్తి లేక జనజీవన స్రవంతిలో కలవాలని పార్టీ నుంచి బయటికి వచ్చి ఆగిపోయింది.ఈమెకు రివార్డ్ పాలసీ ప్రకారం ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రాయితీలు కల్పించడం కొరకు తగు చర్యలు తీసుకోబడును అజ్ఞాత మావోయిస్టులు ఎవరైనా జనజీవన స్రవంతిలో కలవాలని అనుకుంటే కావలసిందిగా కోరుచున్నాము అని భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తెలియపరిచారు...

# ఆదివాసి గ్రామాలలో 1/70 చట్టాన్ని కాపాడాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన :** ASP రాష్ట్ర కార్యదర్శి పాండు హేమ సుందర్ తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్లి ఎమ్మార్వో తో మాట్లాడుతూ చర్ల మండల పరిధిలోని 1/70 చట్టానికి రక్షణ కరువైనది ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని ప్రశ్నించే అధికారం లేని స్థితికి వచ్చిందని ఆరోపించడం జరిగింది అలాగే మెయిన్ రోడ్ ఈ విభాగంలో ఇష్టారాజ్యంగా 1/70 చట్టానికి విరుద్ధంగా ఇళ్ల స్థలాలు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని అధికారిక యంత్రాంగం చోద్యం చూస్తున్నారని వివరించడం జరిగింది అలాగే కొంతమంది గిరిజనేతరులు తన స్వార్ధ వ్యాపార నిమిత్తం ఏకంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు తక్షణమే ప్రభుత్వం ఆ స్థలాలను ఆధీనంలోకి తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గిరిజనేతరుల అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి LTR కేసులను నమోదు చేయాలని అధికారులు చట్టాలని రక్షించాలని ఎడల తామే తమ సంఘాల ద్వారా ఆధ్వర్యంలో స్వాధీనపరచుకుని తామని తెలియజేశారు అనంతరం వినతిపత్రం అందజేయడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, ప్రజా పాలన :** మండల పరిధిలోని యం తుర్కపల్లి గ్రామానికి చెందిన కాశవుల నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పైళ్ల ఫౌండేషన్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి అంద జేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలిమినేటి సత్యనారాయణ,పాల సంఘము మాజీ చైర్మన్ లు మాసంపల్లి శ్రీరాములు, బెల్లి నర్సింహ,వార్డు మెంబర్ మాసంపల్లి లావణ్య-తిరుమలేష్, యస్.సి.సెల్ మండల సహాయ కార్యదర్శి బట్టు సాయి,గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పుల స్వామి,కార్యదర్శి బట్టు నవీన్,నాయకులు వెల్మకన్నె వెంకటేష్,జక్కుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేశానికి అన్నం పెట్టే రైతు నేడు కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది అకాల వర్షలతో దిగుబడి రాక పోగా పంటలు కోయడమే కష్టంగా మారింది నేలను తాకినప్పుడు పంటకు మళ్లీ మొలకెత్తిన విత్తనాలు చూస్తూ రైతు బోరు మంటున్నారు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక రైతులు కన్నీరుమున్నీ రవుతున్నారు.**

ఎక్కువగా దెబ్బతిన్న సన్న రకాలు
నేలకొరిగిన పంట కోసేందుకు తిప్పలు
వరి కోసే యంత్రాలకు భారీగా డిమాండ్
దారులు పెంచేస్తున్న హార్వెస్టర్ యజమానులు
కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయం
ప్రభుత్వ పరిహారం కోసం ఎదురుచూపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపు రెడ్డిపల్లి మండలం ప్రజాపాలన :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ భీముడు ఆధ్వర్యంలో రైతుల సమస్యల పై సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు బాణావత్ భీముడు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న వైఖరి పై ధ్వజమెత్తారు రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రైతన్నల ప్రభుత్వం అని, రైతుల ప్రభుత్వం ఏర్పడుతుందని అని కొనియాడారు. ఇప్పటివరకు రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో ప్రభుత్వ వైఖరి పై ధ్వజ మెత్తారు. భారీ వర్షాలకు అన్నదాత కుదేలు అయ్యాడు. ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ఆశాజనకంగానే ప్రారంభమైన ఆ తర్వాత అంచనాలను మించి వానలు పడడంతో రైతులు ఆశలు నీటి పాలయ్యాయి ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం ,ఖమ్మం జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది వేలాది ఎకరాల్లో పంటలు ధ్వంసమయ్యాయి ఈ ఏడాది సాగు ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు పలుమార్లు భారీ వర్షాలు దెబ్బతిన్న ఈ సమయంలో ప్రభుత్వం ఎలాంటి పరిహారం పై ఎలాంటి ప్రకటన చేయలేదు గోరుచుట్టుపై రోకటి పోటు వలె ఇటీవల వర్షాలుమరోసారి అన్నదాతలు వెన్ను విరిచారు. రాత్రి పగలు కష్టించి పంటలు పండించినా రైతుల కష్టలు తీరు మారడం లేదు. భూమిని చీల్చి బంగారం పండిస్తున్నా రైతు నేటి ప్రభుత్వ పాలనలో కన్నీరు పెడుతున్నారు. మండలంలోని రైతులు వివిధ రకాల పంటలు వేస్తూ దేశానికి అన్న దాతలవుతున్నారు. కాని పాలకుల నిర్లక్షం కారణంగా దేశానికి అన్నం పెట్టే రైతే నేడు కన్నీరు



పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మడలంలోని రైతులు వరి, మొక్క జొన్న, మెరప, పత్తి,వివిధ రకాల కూరగాయలు పంటలు వేసి ప్రజల కడుపు నింపుతుంటే మరో ప్రక్క ప్రభుత్వం ప్రభుత్వ వైకరి మద్దతు ధర కల్పించడం లేదు. అకాల వర్షాలతో ప్రజలకు దిగుబడి రాక పంటలు కోయడవే కష్టంగా మారినది. నేలను తాకిన పంటకు మళ్లి మొలకెత్తిన విత్తులను చూస్తూ రైతు బోరుమంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చేలా లేదు. పంట చేతులకు వచ్చిన తరునంలో వర్షలతో పంట నష్ట పోయిన కొంత మంది రైతులను ప్రజాపాలన దిన పత్రిక పలకరిం చగా పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదని వాపోయారు. వరి పంటకు ఎకరానికి గత పంట కాలాలో యాబై బస్తాల పంట వచ్చేదని ఈ సారి ఈ అకాల వర్షా లతో నష్టపోయే పరిస్థితి వస్తుంద న్నారు. పెట్టిన పెట్టుబడిలో మరొక భాగం యంత్రాలు దోచుకుంటు న్నాయి. బురద అయిన పొలాల్లో పంట కోయాలన్న గంటకు రెండు వేల నుండి ఇరవై ఐదు వందల రుపాయలు అడిగే పరిస్థితులు ఏర్ప డ్డాయి అన్నారు. దీనితో రైతులకు మిగిలే కొద్దో గొప్పో పైకం కూడా చేతికి రావడం లేదని అంటున్నారు. హార్వెస్టర్ లో యజమానులదోపిడీ హార్వెస్టర్ యజమానులు ధరలను భారీగా పెంచారు గతంలో గంటకు 2200 నుంచి 2500 రూపాయలు తీసుకున్న హార్వెస్టర్ యజమానులు ఇప్పుడు ధరలను అమాంతం పెంచేస్తున్నారు ఉండటంతో గంటకు 2500 నుంచి మూడు వేల వరకు డిమాండ్ చేస్తున్నారు గతంలో టైర్ల హార్వెస్ట్ ల ద్వారా కోసిన రైతులు వరి నేలకు కొరకటం వల్ల బురదమయం కావడంతో వాటిని వినియోగించా ల్సిన పరిస్థితి వచ్చింది గంట గంటన్నర వరకు సమయం తీసుకుంటుంది వర్షం లేకపోయి ఉంటే టైర్ల కోత మిషన్లను వినియోగించే వాళ్లు ప్రస్తుతం నీరు ఉండటం తో పరిస్థితి మారిపో యింది ప్రత్యేకంగా ట్రాక్టర్ పెట్టాల్సి వస్తుంది దీంతో రెండు వేల వరకు అదనపు భారం



పడుతుంది.

**వలస వెలుతున్న రైతన్నా**

ఒకవైపు గిట్టుబాటు ధర లేక, ఒక వైపు ప్రకృతి ప్రలయాలతో పెట్టుబడికి చేసిన బాకిలను తీర్చలేక రైతులు వలసలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాను నమ్ము కున్న భూమి తనను కాపాడుతుం దనుకున్న రైతన్న ఆశలు అడి యాశలు అవుతున్నాయి. బాకిల వారు నిత్యం ఇంటి ముందుకు వచ్చి గొడవలు పెడతుంటే ఇంత కాలం కాపాడుకున్నపేరు పోతుం దన్న భయంతో రైతన్నలు తలదా చుకునే పరిస్థితులు ఏర్పడుతు న్నాయి.

**కౌలు రైతు పరిస్థితి మరీ ఘోరం**

సొంత భూమి ఉన్న రైతుల పరిస్థితి వలసలకు దారితీస్తే కౌలు రైతులకు చావే దిక్కని నమ్ముకుంటున్నారు చాలా ప్రాంతాలలో . కౌలుకు ఇచ్చిన భూమి మోతుభరికి కౌలు కట్టలేక, చేసిన అప్పులు తీర్చలేక నానా కష్టాలు పడుతున్నారు. వేసిన పంటలకు పెట్టుబడులు రాక, అకాల వర్షాలతో తో చేతికి చిల్లి గవ్వ రాకా కుటుంబం మొత్తం దీన స్థితిలో పట్టించుకొని ఆదుకోవాలని కోరుకుందాం.

**పత్తి రైతుల పై పిడుగు**

పత్తి కూడా మొదటి వర్షాలతో పత్తి రైతుల పై పిడుగు పడినట్టు అయ్యింది తొలిరోజుల్లో ఏపుగా పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ మొదటి దశకు వచ్చిన తర్వాత పడుతున్న వానలకు పంట చెలలోనే నల్లబడి కారిపోతుంది ఫలితంగా ఎకరానికి 20 వేల నుంచి 30 వేల వరకు నష్టం వాటిల్లింది ప్రస్తుతం కాయ నల్లబడటం కుళ్ళిపోవడం పురుగు పడుతుండటంతో రెండో విడత పై ఆశలు వదులుకున్నారు ఒకవేళ వచ్చినా అది నాణ్యత ఉండదని రైతులు చెబుతున్నారు.

**సన్నల ధర పెంచాని సర్కారు**

రాష్ట్ర ప్రభుత్వం నియంత్రిత సాగులో భాగంగా సన్నాలను సాగు చేయాలని సూచించినప్పటికీ ధరలో మాత్రం మార్పు చేయలేదు కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం వరికి ఏ గ్రేడ్ కు ఇంతవరకు 18 88 బ్రిగేడ్ కు 1868 గా నిర్ణయించింది. కేంద్రం మద్దతు ధర ప్రకారం సన్న రకాలు బి గ్రేడ్ కింద ఉన్నాయి. దొడ్డు రకాలు ఏ గ్రేడ్ కింద ఉన్నాయి నియంత్రిత సాగులో భాగంగా సన్నాలు సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఏ గ్రేడ్ కింద లేదా ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుంది అని భావించారు కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ధరలపై స్పష్టత ఇవ్వలేదు. సర్కారు నియంత్రిత సాగు విధానం రైతుల మెడకు గుదిబండలా మారింది ఒడ్లు సక్రమంగా పండించుకుని పురుగు పుట్రా దోమకాటు లేకుండా అమ్ముకొని బతుకుజీవుడా అంటూ జీవించే రైతుకు నేడు ప్రభుత్వ విధానాలు జీవన్మరణ సమస్యగా మారాయి ప్రభుత్వం మార్కెట్ చేయదని వ్యవసాయ అధికారులు ప్రభుత్వ విధానాలకు పెట్టుబడి అమలు చేయించారు కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కన్నా వడ్ల వరి తెగులు పురుగు దోమకాటుకు గురవుతున్నాయి వరి కంకులు రాకముందే దాడిచేసి ఎకరాలు ఎకరాలు నేలపాలు చేసిందని రైతులు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు వనమ.గాంధీ, గోళ్ల ముత్తయ్య,యాకుబ్ ఫాషా,చల్లా పుల్లయ్య,జంగిలి. వెంకటరత్నం, పెంకే మల్లయ్య, సుభాని, అధిక సంఖ్యలో నష్టపోయిన రైతులు తదితరులు హాజరయ్యారు.

# పట్టించుకోని.. పరిశుభ్రత..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన :** బూర్గంపాడు మండలం మరియు అదే గ్రామంలోని రజక వాడ(3వ వార్డు) లోని బోరింగ్ కి ప్లాట్ ఫామ్ నిర్మిస్తామని పూడిక తీసి వదిలివేయటం జరిగింది కానీ ఇంతవరకు కూడా పనులు మొదలు పెట్టకుండా నిర్లక్ష వైఖరిని కన పరుస్తున్న గ్రామంలో తాగునీటి చేతిపంపునకు ప్లాట్ ఫామ్ లేక పోవడం బురదమయమవుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ మేరకు నీటిని తెచ్చుకునేందుకు మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్గంధం భరించలేక పోతున్నారు. పంపు చుట్టూ రొచ్చు రొచ్చుగా తయారవుతోందని



ఆవేదన చెందుతున్నారు. ఇంకెప్పుడు బోరింగ్ పనులు చేస్తారని పంచాయతీ అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా, మేము మాకు ఇష్టమైన అప్పుడే చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఓవైపు కరోనా తో ఇబ్బంది పడుతూ ఉంటే మరో ప్రక్కన అపరిశుభ్రంగా ఉన్న బోరింగ్ వల్ల లేనిపోని రోగాలు వస్తాయని బోరింగ్ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అధికారులు స్పందించి బోరింగ్ ప్లాట్‌ఫాం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ముంపునకు గురైన కుటుంబాలకు ఆర్థిక సాయం

**బాలాపూర్, ప్రజాపాలన :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి చేతుల మీదగా సీఎం వరద బాధితులకు పదివేల రూపాయలు భారీ వర్షాల కారణంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస గాయత్రి నగర్ కాలనీలో ముంపునకు గురైన వారందరికి 52 కుటుంబాలకు 10,000 నగదు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి



సబితా ఇంద్రా రెడ్డి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రీతి జైన్, ఆర్ డి ఓ .రవీందర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ , డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు కమిషనర్ సుమన్ రావు, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మరియు అధికారులు కాలనీ బాధితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఆకర్షణ

## పులుమద్ది గ్రామ సర్పంచ్ మాధవరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( ప్రజాపాలన ) :** టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం జమాకర్షణ పొందడం వలన కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరురుతున్నామని పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలానికి చెందిన పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీని వీడి గులాబి తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలకు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ..టిఆర్ఎస్ పార్టీని బూత్ స్థాయిలో పటిష్ఠం చేయాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రతి ఎన్నికల్లో గెలుపమదుటకు నాందిగా నిలుస్తున్నాయన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టారని, ఈ పథకాలన్నీ అర్హులైన వారికి చేరేలా ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ కమాల్ రెడ్డి, పుల్మద్ది సర్పంచ్ మాధవ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకటయ్య, భాస్కర్, రాంరెడ్డి, సత్తయ్య, పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలుబతదితరులు పాల్గొన్నారు.



మధిర మున్సిపాలిటీ పరిధిలో పదహారవ వార్డులో సేకరించిన ఎమ్మెల్సీ అప్లికేషన్లను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకి కనుమూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేస్తున్న కపిలవాయి జగన్ మోహన్ రావు, ఆవుల రామకృష్ణ , భువనగిరి నారాయణరావు, బిక్కీ ప్రసాద్, పల్లపోతు ప్రసాదు, వంకాయలపాటి నాగేశ్వరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నేడు జరిగే హెడ్ ఆఫీస్ ముట్టడి జయప్రదం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , అక్టోబర్ 22, ప్రజాపాలన :** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా దశలవారీ ఆందోళనలు నిర్వహించడం జరిగింది. ఈరోజు వివిధ డిపార్ట్ మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయ డం జరిగింది అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యన్.సంజీవ్ కొత్తగూడెం అధ్యక్షులు పి సతీష్ లు మాట్లాడుతు పర్మినెంట్ కార్మికుల తో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల మొండివైఖరి విడనాడి సింగరేణి లాభాలలో వారికి కూడా వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. కరోనా కాలంలో విధులు నిర్వహించిన కాంట్రాక్టు కార్మికులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేషియా




చెల్లించాలి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక పక్షపాతి అని చెప్పుకుంటూనే కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఆయన ధ్వజమెత్తారు .కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు జీతాలు ఇచ్చే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. సీఎం పిఎఫ్ .కనీస వేతనాలు .బ్యాంక్ పేమెంట్ అన్ని డిపార్మెం ట్లలో అమలు చేయాలన్నారు. వీటి అమలుకు ఐఎఫ్టీయూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఈనెల 12వ తారీకు నుండి 23 వ తారీకు వరకు దశల వారీ ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రశ్నించే గొంతుకనే గెలిపించండి



**మధిర, అక్టోబర్ 22, ప్రజాపాలన :** త్వరలో జరగనున్న వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన బి.జయసారథి రెడ్డిని గెలిపించాలని సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు బెజవాడ రవిబాబు, శీలం నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి లో జరగబోయే ఎన్నికలలో ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి వామపక్షాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు , ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రయివేటు టీచర్లు , కార్మికులు బలపరచిన అభ్యర్థి గా బి. జయసారధి రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ 2017 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు ను నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగస్తులకు పీఆర్సీ ఇవ్వకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, గత ఎన్నికలలో నిరుద్యోగ భృతి రూ.3016 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని వారు విమర్శించారు. అలాగే రైతులకు రుణమాఫీని ఇంతవరకు ఇవ్వలేదని, కరోనా కష్టకాలంలో అనేకమంది ఉపాధి కోల్పోయారని, వారి కి కనీసం రూ .10,000 రూపాయలు ఇచ్చి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఎన్ని సార్లు విన్నవించినా కనీసం పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా రాబోయే ఎన్నికలలో పట్టభద్రులు వామపక్ష అభ్యర్థి జయసారధి రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓట్ ను వేసి గెలిపించాలని వారు కోరారు.

# విజయశాంతికి పార్టీ దూరమేనా..?

హైద్రాబాద్, అక్టోబరు 22, : కొందరు ఎందుకు పార్టీలో ఉంటారో తెలియదు. పార్టీకి తమ అవసరం అనుకుంటారో ఏమో తెలియదు కాని ఎన్నికల తర్వాత అస్సలు కన్పించరు. మళ్లీ ఎన్నికలు వస్తేనే వారు కన్పిస్తారు. రాజకీయాల్లో వీరిని పార్ట్ టైం పొలిటీషియన్లు అనుకున్నప్పటికీ కొన్ని కీలక సమయాల్లోనూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతూనే ఉంటుంది. కాంగ్రెస్ నేతగా ఉన్న విజయశాంతి ఎన్నికలప్పుడే కన్పిస్తారన్నది వాస్తవం.ఇప్పుడు మెదక్ జిల్లా దుబ్బాక నియోజవర్గంలో ఉప ఎన్నిక జరుగుతుంది. కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా చెరకు శ్రీనివాసరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేశారు. గతంలో విజయశాంతి మెదక్ జిల్లా పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. తన జిల్లా పరిధిలో జరుగుతున్న ఉప ఎన్నిక ను కూడా విజయశాంతి పట్టించుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కనీసం పార్టీ ప్రచారానికి కూడా ఆమె ముందుకు రాకపోవడంతో పార్టీ వట్ల విజయశాంతికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో ఇలాగే అర్థమవుతుంది.విజయశాంతికి ఫైర్ బ్రాండ్ గా పేరు. ఆమె లోకల్ లీడర్లను అస్సలు లెక్క చేయరు.పార్టీ మారినప్పుడు కూడా నేరుగా జన్ పథ్ కు వెళ్లి చేరి వచ్చారు. పార్టీ కూడా



ఆమెకు సముచిత స్థానమే కల్పించింది. లోక్ సభ ఎన్నికల సమయంలో ప్రచార కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలను కూడా ఇచ్చారు. శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన విజయశాంతి తర్వాత పత్తా లేకుండా పోయారు. ఆమె అస్సలు గాంధీ భవన్ వైపు కూడా చూడరు.విజయశాంతి గత కొంతకాలంగా కాంగ్రెస్ స్థానిక నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. కాంగ్రెస్ కు సరైన నాయకత్వం లేదని, దానిని మాత్రం సీనియర్ నేతలు అంగీకరించే పరిస్థితుల్లో లేరని విజయశాంతి అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేలేకపోవడానికి స్థానిక నాయకులే కారణమని ఆమె తన సన్నిహితుల వద్ద అనేకసార్లు వ్యాఖ్యానించారు కూడా. అందుకే ఇక కాంగ్రెస్ రాష్ట్రంలో ఎదగలేదని భావించిన విజయశాంతి పార్టీకి పూర్తిగా దూరమయినట్లు కన్పిస్తుంది. కాంగ్రెస్ జాబితా లోనుంచి విజయశాంతి పేరును ఇక తొలగించాల్సి వస్తుందేమోనన్న వ్యాఖ్యలు గాంధీభవన్ లో విన్పిస్తున్నాయి.

# నాయిని నర్సింహా రెడ్డికి ఘన నివాళులు



**మేడిపల్లి, అక్టోబర్ 22 (ప్రజాపాలన) :** మాజీ హోంమంత్రి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వంటి సీనియర్ నేత నాయిని నర్సింహ రెడ్డి మృతి టీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మేయర్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు నాయిని నర్సింహ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నర్సింహ రెడ్డి చేసిన ఉద్యమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహా, టీఆర్ఎస్ నాయకులు కాటపల్లి రామచంద్రారెడ్డి, బొమ్మక్ విశ్వనాథ్, దొంతరబోయిన కృపాసాగర్ ముదిరాజ్, కొత్త చక్రపాణి గౌడ్, జక్క రాములు, యాదగిరి, శ్రీధర్ గౌడ్, మీసాల కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మండల బి జె వై ఎం అధ్యక్షుని ఎన్నిక



**బెల్లంపల్లి (ప్రజా పాలన) :** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశానుసారంగా మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ వేరబెల్లి రఘునాథ్ పర్యవేక్షణలో మంచిర్యాల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ పిలుపుమేరకు మరియు తాండూరు మండల బిజెపి అధ్యక్షులు రామగౌని మహీధర్ గౌడ్ సమక్షంలో చిరంజీవి ఛజనాల రాహుల్ ను తాండూర్ మండలం బిజెపి యువజన మోర్చా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జిల్లా మరియు మండల స్థాయి బీజేపీ నాయకుల అంగీకారంతో నియామకం చేయడం జరిగింది ఇందులో భాగంగా బిజెపి పార్టీ ని బలోపేతం దిశగా పురోగమన మార్గంలో యువతను ప్రేరేపితం చేయాలని కోరారు మరియు పార్టీ విధి విధానాలు క్రమశిక్షణకు లోబడి పార్టీ అధిష్టానం అనుసారంగా స్థానికంగా మహోన్నతమైన నాయకుడిగా మండలంలోని యువతకు ఆదర్శప్రాయంగా రాహుల్ ఎదగాలని బిజెపి నాయకులు అందరూ ఆశీర్వదించారు. ఈ నియామక కార్యక్రమంలో పాల్గొన్న మండల,జిల్లా నాయకులు కోమండ్ల శ్రీనివాన్, సిద్ధం మల్లేష్,రాచర్ల సాయిరాం,రాజేందర్,శనిగరపు వినోద్,రాచర్ల సురేష్,దూడపాక భరత్,పుట్ట కుమార్ పెద్దలబోయిన వెంకటేష్,విజయ్ బీజేయం జిల్లా కార్యదర్శి ఎమర్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర సాగు పంటపై అవగాహన సదస్సు



**మధిర, అక్టోబర్ 22, ప్రజాపాలన :** మధిర మండలం లోని,మల్లారం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద పత్తిలో కంది అంతర పంటగా సాగు చేసిన 30 మంది రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి 100 శాతం సబ్సిడీపై ఉచితంగా 6 రకాల వ్యవసాయ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లారం మండదపు నాగేశ్వరరావు, సర్పంచ్ మండదపు ఉపేంద్ర రావు, క్లస్టర్ . వంశీ కృష్ణ సాయి, గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మండదపు రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సేవాదళం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంభం శివకృష్ణ

**మధిర, అక్టోబర్ 22, ప్రజాపాలన :** మధిర టిఆర్ఎస్ పార్టీలి లిఆఫీసులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కేసీఆర్ సేవదళం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామీడి వెంకట్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే ఆలోచన తో కెసిఆర్ సేవాదళం ని ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా కంభం శివకృష్ణ ఈరోజు నియమించడం జరిగింది అని ఆయన అన్నారు ఈ సందర్భంగా



శివకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆశీస్సుల తో కెసిఆర్ సేవాదళం కార్యక్రమాలు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తానని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షురాలు షేక్ షకీనా,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి శ్రీనివాసరావు,జాగృతి ఉపాధ్యక్షురాలు బానోత్ ప్రమీల, రచ్చ రామారావు, కెసిఆర్ సేవాదళం సభ్యులు ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు,నల్లకుంట్ల సాయి దర్గా సాహెబ్, చింతల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణలో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# గురుకుల విద్యాలయాల ఆరాధ్యదైవం యస్.ఆర్.శంకరన్ ఐ.ఎ.యస్. జయంతిని ఘనంగా నిర్వహించిన యం. జేఏసీ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 22, ప్రజా పాలన :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని యం. జేఏసీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు కొంద్రు.శ్రీహరి అధ్యక్షతన గురుకుల విద్యాలయాల స్థాపక ఆరాధ్యదైవం యస్.ఆర్.శంకరన్ గారి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగరావు మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు శంకరన్ ఐ.ఏ.యస్. గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి,చదువు ఉచితంగా నేర్పించిన గొప్ప మానవతవాది అని కొనియాడారు. గురుకులం చదువుకున్న నాలాంటి ఎంతో మంది పేద దళితుల విద్యార్థులకు ఆయన ఆశా దీపం అని కీర్తించినారు.వారు బ్రహ్మణా అయిన బ్రాహ్మణ ఇజాయికి వ్యతిరేకంగా, పేద వర్గాల అభ్యున్నతి తన జీవితకాలం పాటు పడి, ఐ.ఏ.యస్.పదవికి వన్నె తెచ్చినారని తెలిపినారు.స్వేరో జిల్లా స్పోక్ పర్సన్,సామాజిక చైతన్య కళా వేదిక కన్వీనర్ సిద్దెల.రవి మాట్లాడుతూ తన జీవితం పేద ప్రజలకు అంకితం చేసి,పద్మభూషణ్ అవార్డును సున్నితంగా తిరస్కరించిన గొప్ప మానవతా వాది అని కొనియాడారు. దేశం లో మొట్ట, మొదటి ఐ.ఏ. యస్. బ్యాచ్ లలో మొదటి వ్యక్తి అని,పేద ప్రజల పక్షాన అనేక సంస్కరణలు చేసి,తన అధికాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపినారు.ఆయన గారి వారసులే ఈనాటి గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ ఐ.పి.యస్.గారిని,వారు స్థాపించిన విద్యాలయం చదువు కొని ఐ.పి.యస్.సాధించి యస్. ఆర్.శంకరన్ అడుగు జాడలలో నడుస్తూ ఈ రోజు స్వేరోస్ డే గా జరుపుకోవడం చాలా సొంతోష దాయకం అని తెలిపినారు. ఈ జయంతి కార్యక్రమంలో జేఏసీ నాయకులు యం. హర్ష వర్ధన్, యు.సంజీవ్,ప్రసాద్ తదితరులు పాలుగొన్నారు.

# గ్రంధాలయానికి పుస్తకాలు బహుకరణ



**వలిగొండ, ప్రజాపాలన :** మండల కేంద్రంలోని శాఖ గ్రందాలయానికి గ్రంథ రచయిత జీడికంటి లక్ష్మణాచార్యులు గురువారం 100 పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భముగా లక్ష్మణా చార్యులును సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్ శాలువాలతో,పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ పల్లెర్ల ప్రకాష్,ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి, పారుపెల్లి నర్సింహ,పిట్టల అంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## క్రాక్ లో నటించాక క్రాక్ బాగా బుర్రకెక్కిందిగా



క్రాక్ లో నటించాక క్రాక్ బాగా బుర్రకెక్కిందిగా!! ఇదీ బోయ్స్ కామెంట్. ఎవరిపైనో చెప్పాలా? శ్రుతిహాసన్ ఉన్నట్టుండి తన మైండ్ పొజిషనింగ్ ని ఎలివేట్ చేస్తూ సరికొత్త ఫోటోషూట్లతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఫ్యాషనిస్టాగా శ్రుతి ఆల్వేస్ క్రియేటివ్.. డిఫరెంట్ అని పొగిడేసేవారు కొందరైతే...ఏమిటీ పిచ్చి వెర్రి వ్యాపకం అని కంగారు పడే అభిమానులు లేకపోలేదు. ఎవరు ఏమనుకున్నా తన దారి తనకు ఉందని చెప్పకనే చెబుతోంది శ్రుతి ప్రాక్టికల్ గా. శ్రుతి హాసన్ తిరిగి సినిమాల్లోకి వచ్చింది మొదలు తనని తాను ప్రతిసారీ ఏదో ఒక ప్రత్యేకతతో ఎలివేట్ చేసుకునేందుకు పోటీపడుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంది. శ్రుతి హాసన్ స్టన్నింగ్ అనిపించే ఫోటోల్ని షేర్ చేస్తోంది. అయితే వీటిలో ఎక్కువగా డార్క్ షేడ్ లో ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఇది తన మనుసును ఆవిష్కరిస్తోంది అంటూ ఇప్పటికే బోలెడంత చర్చా సాగుతోంది. తాజాగా డీప్ బ్లాక్ డార్క్ శారీలో మతి చెడగొట్టింది. ఇక క్యాట్ ఐస్ తో అమ్మడు మైండ్ బ్లాక్ అయ్యే ట్రీటిచ్చిందనే చెప్పాలి. శ్రుతి నెవ్వర్ బిఫోర్ ఫోటోషూట్ ఇదని చెప్పాలి. కర్లీ హెయిర్ .. రిబ్బన్ జాకెట్.. నల్లని వస్త్రధారణలో ఆమె హాట్ లుక్స్ హీట్ పెంచుతున్నాయి. కెరీర్ సంగతి చూస్తే.. శ్రుతి హాసన్ ఇటీవలే పుతం పుదు కలై అనే తమిళ సిరీస్ లో నటించారు. రవితేజ క్రాక్ లో నటిస్తున్నారు. సుదీర్ఘ విరామం తరువాత శ్రుతి తిరిగి వరుసగా సినిమాలకు సంతకం చేస్తోంది. కంబ్యాక్ లో ఇలా చెలరేగడం వెనక కారణమేమిటో ఈపాటికే అర్థమైంది కదూ?

## కాజల్ వివాహానికి హాజరవుతున్న యంగ్ హీరో



టాలీవుడ్ లో దశాబ్దం పాటు అగ్ర హీరోయిన్ గా రాణించిన కాజల్ అగర్వాల్ త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. కాజల్ తన స్నేహితుడు గౌతమ్ కిచ్లును ఈ నెల 30వ తేదీన వివాహం చేసుకోబోతోంది. ముంబై కి చెందిన గౌతమ్ ఇంటీరియర్ డిజైనర్ ప్రముఖ పారిశ్రామిక వేత్త కూడా. కరోనా పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని కాజల్ అత్యంత సన్నిహితులను మాత్రమే వివాహానికి ఆహ్వానిస్తోంది. టాలీవుడ్ లో అతి కొద్దిమందికే కాజల్ ఇన్విటేషన్ పంపింది. యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్‌కు ఆహ్వానం అందింది. కరోనా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని తన పెళ్లికి పరిమిత సంఖ్యలోనే అతిథులను ఆహ్వానిస్తున్నట్టు కాజల్ ఇది వరకే చెప్పింది. ఆమె కేవలం 20 మందినే వేడుకకు ఆహ్వానించిందట. వివాహానికి హాజరయ్యే విషయానికి సంబంధించి బెల్లంకొండ శ్రీనివాస్ స్పందిస్తూ.. కాజల్ నా ప్రాణ స్నేహితురాలు. ఆమె మా ఇంట్లో వ్యక్తితో సమానం. కాజల్‌కు సరైన పార్ట్నర్ దొరికాడు. అతడు చాలా మంచి వ్యక్తి. కాజల్ వివాహానికి తప్పకుండా హాజరు అవుతా. ప్రస్తుతం తన కొత్త సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నా. చిత్రీకరణ కు కాస్త బ్రేక్ ఇచ్చి పెళ్లికి వెళతానని బెల్లంకొండ శ్రీనివాస్ తెలిపాడు. శ్రీనివాస్ - కాజల్ అగర్వాల్ కాంబినేషన్ లో ఇప్పటి వరకు రెండు చిత్రాలు వచ్చాయి. ఒకటి తేజ డైరెక్షన్ చేసిన సీత కాగా శ్రీనివాస్ మామిళ్ళ దర్శకత్వంలో తెరకెక్కిన కవచం మరొకటి. ఈ రెండు సినిమాలు డిజాస్టర్ గానే మిగిలాయి. ఈ రెండు సినిమాల చిత్రీకరణ సమయం నుంచి బెల్లంకొండ శ్రీనివాస్ కాజల్ అగర్వాల్ మంచి స్నేహితులుగా మారారు.

## మేకోవర్ సరే.. ఫైటర్ సంగతేంటి ఛార్మి మ్యామ్?



సోషల్ మీడియాలు అంతా మార్చేసిన సంగతి తెలిసిందే. మనిషి గతి మారిపోయింది. అంతేనా.. సెలబ్రిటీలు సామాన్యుల మధ్య దూరం చెరిపేసింది. ఇక ఇన్ స్టా.. ట్విట్టర్.. యూట్యూబ్ వేదికగా పలువురు స్టార్లు.. నిరంతరం అభిమానుల కోసం ఏదో ఒక ఇన్నోవేటివ్ స్టెప్ తీసుకుంటూ ఆకట్టుకుంటున్నారు. బోలెడంత విజ్ఞానాన్ని పంచేందుకు తారలు ఆసక్తిగా ఉన్నారు. ఇటీవల ఉపాసన సమంత ప్రజారోగ్యానికి సంబంధించిన ఆసక్తికర విషయాల్ని పంచుకునేందుకు వెబ్ - యూట్యూబ్ మాధ్యమాల్ని ఎన్నుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఛార్మి వంతు. ఈ అమ్మడు గత కొంతకాలంగా మేకప్ స్టైల్స్ హెయిర్ డిజైన్స్ గురించి చెబుతున్నారు. తాజా పోస్టులో కొత్త కేశాలంకరణపై క్లాస్ తీస్కుంది. అసలు ఈ లుక్ ఎలా ఉంది? అని ప్రశ్నిస్తే.. అందుకు సోషల్ మీడియాల్లో మిశ్రమ స్పందనలే వ్యక్తమవుతున్నాయి. మీకు జీవితంపై మక్కువ ఉంటే దాన్ని(హెయిర్ స్టైల్) మార్చండి అంటూ వ్యాఖ్యను జోడించింది. మొత్తానికి మేకోవర్ క్లాస్ బావుంది కానీ... ఇంతకీ ఫైటర్ సంగతేమిటి? ఎప్పటికి సెట్స్ కెళ్లి పూర్తి చేస్తారు? అన్నదానిపై ఏదైనా అప్ డేట్ చెబితే బావుండేది ఛార్మి మ్యామ్.

## భీమ్ బీభత్సంపై సినీ ప్రముఖుల స్పందన..!




దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లు కలిసి నటిస్తున్న చిత్రం 'ఆర్.ఆర్.ఆర్'(రౌంద్రం రణం రుధిరం). ఈ చిత్రంలో చరణ్ 'మన్నెందొర అల్లూరి సీతారామ రాజు'గా నటిస్తుండగా.. తారక్ విప్లవవీరుడు 'కొమురం భీమ్' పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'భీమ్ ఫర్ రామరాజు' విడుదలవ్వగా.. నేడు కొమురం భీమ్ 119వ జయంతి సందర్భంగా 'రామరాజు ఫర్ భీమ్' పేరుతో తారక్ ఇంట్రో వీడియో రిలీజ్ చేశారు. ఎన్టీఆర్ స్టన్నింగ్ విజువల్స్ కి చరణ్ వాయిస్ ఓవర్ తోడై ఈ టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో యూట్యూబ్ లో 'రామ రాజు ఫర్ భీమ్' రికార్డులు తిరగ రాస్తోంది. విడుదలైన 7 నిమిషాల్లోనే 100 లైక్స్ సాధించిన టీజర్ గా రికార్డ్ స్థాయిలో వ్యూస్ సాధించింది. మోస్ట్ అవైటెడ్ అండ్ పవర్ ఫుల్ టీజర్ గురించి సెలబ్రిటీలు కూడా పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. 'ఆర్.ఆర్.ఆర్' లో కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ అదరగొట్టేసాడని కామెంట్స్ పెడుతున్నారు. 'కొన్ని నెలలుగా అలుముకున్న నిరాశ నిస్పృహ దెబ్బకు పటాపంచలై.. అదే చోట ఆత్మస్థైర్యం.. ఆత్మ విశ్వాసం.. మీరు నిలబెట్టిన జెండాలా లేచి నిల్చు న్నాయి" అని హరీష్ శంకర్ ట్వీట్ చేశాడు. అలానే 'స్టన్నింగ్ విజు వల్స్.. ఎక్సెలెంట్ వాయిస్ ఓవర్.. స్మాషింగ్ టీజర్' అని దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేసాడు. 'వావ్ వావ్ వావ్.. అమేజింగ్ బ్రదర్.. మైండ్ బ్లోయింగ్ ఇన్స్పైరింగ్ టీజర్' అని దేవిశ్రీ ప్రసాద్ చెప్పుకొచ్చాడు. 'వైల్డ్ గా ఉన్నావ్ గురూ' అని రానా దగ్గుబాటి.. 'ఫెంటాస్టిక్.. భీకరంగా ఉన్నావని' వరుణ్ తేజ్ పేర్కొన్నాడు. 'గూస్ బమ్స్ వచ్చా యని' డైరెక్టర్ సుధీర్ వర్మ.. 'టెర్రి ఫిక్ టీజర్' అని గోపీచంద్ మలి నేని.. 'మాటల్లేవ్' అని రాశీఖ న్నా ట్వీట్ చేశారు. వీరితో పాటు డైరెక్టర్ బాబీ - మ్యూజిక్ డైరెక్టర్ థమన్ - రైటర్ వక్కంతం వంశీ - హీ రోలు సుశాంత్ నారా రోహిత్ వంటి వారు 'రామ రాజు ఫర్ భీమ్' టీజర్ పై స్పందించారు.

## 110 డిగ్రీల కోణంలో ఇల్లీ టోన్డ్ ఒంపు సొంపులు



సన్నజాజి సోయగం ఇలియానా ఇన్ స్టా ట్రీట్ గురించి చెప్పాల్సిన పనే లేదు. దిశా పటానీ.. అదాశర్మ లాంటి సోషల్ మీడియా రెబల్ క్వీన్స్ తో పోటీపడుతోంది ఈ భామ కూడా. ముఖ్యంగా ప్రియుడు ఆండ్రూ నీబోన్ కి బ్రేకప్ చెప్పేశాక డీప్ క్రైసిస్ లోకి వెళ్లిపోయిన ఈ భామ ఇప్పుడిప్పుడే అన్నిటినీ మర్చిపోతూ నిరంతరం ఫ్యాన్స్ కి టచ్ లో ఉంటోంది. ఆ క్రమంలోనే ఇల్లీ బేబీ లుక్ పరంగా మార్పులు చేసేందుకు నిరంతరం జిమ్ కి వెళ్లి తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇటీవల ఇలియానా సన్నజాజి రూపానికి సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఇన్ స్టా వేదికగా రెగ్యులర్ గా వేడెక్కించే జిమ్మింగ్ వీడియోలు.. ఫోటోలతో హీటెక్కిస్తోంది. తాజాగా ఈ సిరీస్ లో మరో కొత్త ఫోటో అంతే ఇదిగా ఆకర్షిస్తోంది. 110 డిగ్రీల కోణంలో ఇల్లీ టోన్డ్ ఒంపు సొంపులు బోయ్స్ గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలు వాట్సాపుల్లో వైరల్ గా మారింది. మరోవైపు తన ఫ్రెండు నర్గిస్ ఫక్రీ 41వ పుట్టినరోజు సందర్భంగా ఇలియానా సెలబ్రేషన్ అంతే ఇదిగా బాలీవుడ్ సర్కిల్స్ లో చర్చకు వచ్చింది. నర్గీస్ స్పెషల్ డే సందర్భంగా.. మెయిన్ తేరా హీరో సహనటులు ఇలియానా డి క్రజ్ ... వరుణ్ ధావన్ పుట్టినరోజు బేబికి శుభాకాంక్షలు తెలిపారు. అప్పటి సెట్స్ నుంచి కొన్ని ఫోటోల్ని ధావన్ బోయ్ పంచుకున్నాడు. ఇలియానా- నర్గీస్ - వరుణ్ ల రొమాంటిక్ యాక్షన్ మూవీ 2014 లో విడుదలైంది. ఇలియానా ప్రత్యేకించి నర్గిస్ ఫక్రీ అద్భుతమైన చిత్రాన్ని పోస్ట్ చేసి ఆసక్తికర వ్యాఖ్యను జోడించింది. ఈ ఎత్తైన అందమైన అమ్మాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపింది.

## పెళ్లయి పిల్లలున్న హీరోపై మోజు పడ్డ హాటీ





ఆ స్టార్ హీరోకి పెళ్లయ్యింది. ఒకసారి కాదు .. రెండుసార్లు. మొదటి భార్యకు ఇద్దరు ఎదిగేసిన పిల్లలున్నారు. రెండో భార్యకు ఒక బిడ్డ జన్మించాడు. రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. అయితే పెళ్లయి పిల్లలు ఉన్నా అతడంటే పడి చస్తానని టెంప్ట్ చేస్తోంది ఆ యంగ్ బ్యూటీ. ఈ ఎపిసోడ్ లో ఆ హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అన్నది ఆరా తీస్తే. ఆ హీరో సైఫ్ అలీఖాన్. ఆ హీరోయిన్ పరిణీతి చోప్రా. పరిణీతి చోప్రా అలియాస్ పారి ఈ రోజు తన 32వ పుట్టినరోజు జరుపుకుంటోంది. హసీ తోహ్ ఫేసీ సహా పలు బ్లాక్ బస్టర్లలో నటించిన ఈ అమ్మడు సోషల్ మీడియాల్లో భారీ అభిమానులను కలిగి ఉన్న సంగతి తెలిసినదే. పారి ఒకే అనాలే కానీ పెళ్లాడేందుకు సిద్ధమేననే బోయ్స్ కోకొల్లలు. కానీ ఆమె సైఫ్ అలీ ఖాన్ ని తప్ప మరెవరినీ ఇష్టపడదట. అతనితో ప్రేమలో ఉన్నట్లు ఒప్పుకుంది. తన తాజా చిత్రం జబారియా జోడి ప్రమోషన్ కోసం పరిణీతి కోస్టార్ సిదార్థ్ మల్హోత్రాతో ది కపిల్ శర్మ షో కోసం విచ్చేసింది. వధువు కుటుంబం నుండి కట్నం కోరే మగాడిని బలవంతంగా లేపుకెళ్లి పెళ్లాడే అమ్మాయి పాత్రలో నటించింది పరిణీతి. ఒకవేళ అదే నిజ జీవితంలోనూ చేయాలనుకుంటే .. ఏ హీరోతో చేస్తావు? అని ప్రశ్నించారు కపిల్ శర్మ. దానికి పారి ఏమాత్రం తడుముకోకుండా సైఫ్ ఖాన్ పేరు చెప్పేసింది. ఈ చిత్రం యొక్క ఇతివృత్తం ప్రకారం.. హోస్ట్ కపిల్ శర్మ నిజ జీవితంలో ఒక వ్యక్తిని అపహరించడానికి అవకాశం ఇస్తే తాను ఎవరిని అపహరిస్తానని పరిణీతిని అడిగారు. ఆమె బదుట్ మార్ పాడ్నే వాలి హై (నేను క్లిష్ట పరిస్థితిలో ఉన్నాను) అని సమాధానం ఇచ్చింది. ఒకరిని కలవడానికి నాకు అవకాశం రాకపోతే .. నేను అతన్ని కిడ్నాప్ చేయవలసి వస్తే.. అది సైఫ్ అలీ ఖాన్. అంటూ ట్విస్టిచ్చింది. నేను సైఫ్ ను చాలా ప్రేమిస్తున్నానని కరీనాకు ఇప్పటికే చెప్పాను. ఆమె దానికి సరే. నేను అతన్ని అపహరించుకుంటాను. నేను ఈ ప్రేమను కొంత దూరం నుండి కొనసాగిస్తాను.. ఓకేనా అని కపిల్ శర్మతో అంది పరిణీతి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989